తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

శనివారం డిసెంబర్ 6 2025 | సంపుటి :03 | సంచిక :156 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6


Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## రాష్ట్రం కోసం
# ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా



- ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా
- నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
- నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది
- నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహారావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది.



# భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

పేజి 2లో ▶

## పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు
### రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం



2లో

## సీఎం రేవంత్ ఆదేశిస్తే రాజీనామా: ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్: ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు.

పేజి 2లో ▶



# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ
### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు.

పేజి 2లో ▶

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు.

పేజి 2లో ▶



# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

- ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం
- ఎపి మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం

ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి.

పేజి 2లో ▶



# సంపాదకీయం

## ప్రపంచీకరణ రథచక్రం వెనక్కేనా

మూడున్నర దశాబ్దాల చరిత్రను ఒక్కమాటలో చెప్పుకోవటం కష్టం. కానీ ఆ ఒక్కమాట చుట్టూనే ఎన్నో వివాదాలూ విమర్శలూ విరామం లేకుండా చెలరేగుతూనే ఉన్నాయి. అందరూ వింటున్న పదమే అది. తేలికగా అర్థమయినట్లూ అనిపిస్తుంది. అందరి అనుభవంలోనూ ఉన్నట్లూ కన్పిస్తుంది. కానీ హాస్యం వెనకాల లోతైన గాంభీర్యం దాక్కొన్నట్లుగా ఆ పదం సూచించే పరిణామం ఆషామాషీ అయినది కాదు. గ్లోబలైజేషన్‌గా మనందరమూ పిలిచే ఆ పదం 1990ల నుంచి విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చినా, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రపంచ పరిణామాలన్నీ దాని కేంద్రంగానే జరుగుతూనే ఉన్నా.. ఆ పదం విస్తృతార్థంలోకి వెళ్లగలిగితే వెనుకటి యుగాలు కనపడతాయి. 1990ల్లో బలం పుంజుకుని 2000ల నుంచి రాటుతేలిన గ్లోబలైజేషన్‌తో మనకు తెలిసేది ఒక యుగం చరిత్రే. ప్రపంచం చూసిన అనేక గ్లోబలైజేషన్లలో అది ఒకటి మాత్రమే.

మన అనుభవంలోని గ్లోబలైజేషన్ ఎంతో ప్రగాఢమైంది. కాదనలేం. అన్ని సంస్కృతులనూ అది రోడ్డురోలర్‌లాగా సమం చేసేస్తోంది. అలవాట్లలో, ఆకాంక్షల్లో, కట్టూబొట్టులో, వేషభాషల్లో, విశ్వసించే విలువల్లో ఏకత దిశగా మనుషులను పరుగులు పెట్టిస్తోంది. సొంత సంస్కృతులను కోల్పోతున్న వారిలో ఒక పట్టాన అర్థంకాని అశాంతికీ, అభద్రతకూ కారణమూ అవుతోంది. ఒక మార్పునకు అనుగుణంగా మనుషులు కుదురుకునే లోపలే మరో మార్పును గ్లోబలైజేషన్ వారి నెత్తిమీదకు తీసుకువస్తోంది. ఇవ్వాళ్టి ఉద్యోగం రేపు ఉంటుందో ఊడుతుందో తెలియదు. ఈ ఏడాది టెక్నాలజీ వచ్చే ఏడు బతికి బట్టకట్టగలదా? లేదా? అన్నది ఎవ్వరూ చెప్పలేరు. వ్యక్తులూ, కంపెనీలతో పాటు దేశాలూ ఎగుడుదిగుడులకు గురవుతున్నాయి. అందుకే డీగ్లోబలైజేషన్ కావాలంటూ దాన్ని వ్యతిరేకించే ధోరణులూ పెరుగుతున్నాయి. దేశాల మధ్య వాణిజ్యానికి అడ్డుగోడలు కట్టాలనే వాదనలూ ఎక్కువవుతున్నాయి. మనుషుల రాకపోకలపై కట్టడులూ మొదలవుతున్నాయి. ఇప్పటి గ్లోబలైజేషన్ అర్థంకావాలంటే దీనికంటే ముందు మనుషులను ప్రభావితం చేసిన ఆరు గ్లోబలైజేషన్ల వ్యవహారాలను తెలుసుకోవాలి. మొత్తంగా సప్త ప్రపంచీకరణల మంచిచెడులను స్థూలంగా అర్థం చేసుకుంటేనే భవిష్యత్తు రూపురేఖలు బోధపడతాయి. వర్తమానంలో ఏ అడుగులు వేయాలో తెలుసుకోగలం. కొందరు గాఢంగా కోరుకుంటున్నట్లుగా ప్రపంచీకరణ రథచక్రాన్ని వెనక్కి మళ్లించటం సాధ్యమో, అసాధ్యమో తేలిపోతుంది.

భౌగోళికంగా విడివిడిగా ఉన్న సమాజాల మధ్య వస్తువులూ, భావాలూ, సాంకేతిక పరిజ్ఞానాల మార్పిడులూ, మనుషుల రాకపోకలూ చరిత్ర పొడవునా ఏదో ఒకస్థాయిలో జరుగుతూనే ఉన్నాయి. అందుకే వస్తు, భావాల మార్పిడితో, మనుషుల రాకపోకలతో జన సమూహాల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడటమే గ్లోబలైజేషన్ అని స్థూలంగా చెప్పుకోవచ్చు. అయితే అది అన్ని సందర్భాల్లోనూ ప్రశాంతంగా జరగలేదు. ఇచ్చిపుచ్చుకునే రీతిలో మొదలవ్వలేదు. యుద్ధాలు, ఆధిపత్యాలు, అణచివేతలు, కిరాతకాలతో గ్లోబలైజేషన్లు ముడిపడిపోయాయి. రక్తాలూ, కన్నీళ్లతోనే దాని చరిత్ర తడిసింది. సుదీర్ఘ దృష్టితో చూస్తే మానవ సమాజాలన్నీ కాలక్రమంలో ప్రగతిమెట్లు ఎక్కినట్లు కనపడతాయి. కానీ ప్రతి ప్రగతిమెట్టు కిందా కొందరు నలిగిపోయారు. విజేతలూ, పరాజితులూ లేకుండా గ్లోబలైజేషన్ లేదు. సప్తప్రపంచీకరణల్లో ఈ రెండు సమూహాలూ ఉన్నాయి. వేల సంవత్సరాల చరిత్రలో ప్రపంచీకరణలు అనదగిన పరిణామాలను విడివిడిగా వివరించే రచనలు బోలెడు ఉన్నాయి. వాటికి భిన్నంగా ప్రపంచీకరణను ఏడుయుగాలుగా (ద ఏజెస్ ఆఫ్ గ్లోబలైజేషన్) వర్గీకరించి బాగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చింది ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త జఫరీ డి.శాక్స్ అనే చెప్పుకోవాలి.

ఏడు గ్లోబలైజేషన్లలో మొదటిది పాతరాతియుగం, రెండోది కొత్తరాతియుగం... మూడోది గుర్రాల యుగం. నాలుగోది సంప్రదాయ (క్లాసికల్) యుగం. అయిదోది సముద్రాన్వేషణ యుగం. ఆరోది పారిశ్రామిక యుగం. ఏడోది డిజిటల్ యుగం. పాతరాతియుగంలో మానవసమూహాలు ఆహార అన్వేషణ కోసం ఒకచోట నుంచి ఇంకోచోటికి వెళ్లటం చాలా సాధారణం. ఆ క్రమంలోనే కొత్త వాతావరణ పరిస్థితులనూ, కొత్త జంతుప్రపంచాన్నీ, కొత్త సూక్ష్మక్రిములనూ, కొత్త వైరస్‌ల లోకాన్నీ ఎదుర్కొన్నారు. వాటి ప్రభావానికీ గురయ్యారు. వారికి తారసపడ్డ నియాండర్తల్, డెనిసోవన్స్ లాంటి పురాతన మానవ జాతులు కొన్ని అంతరించిపోయాయి. కొత్తవారితో యుద్ధాలూ, కొట్లాటలూ జరిగాయి. బతికిబట్టకట్టిన వారితో క్రమేపీ సాంస్కృతిక, శారీరక సంపర్కాలూ జరిగాయి. క్రీస్తుపూర్వం 70వేల సంవత్సరాల నుంచి 10,000 సంవత్సరాల వరకూ అంటే 60 వేల ఏళ్లు మనుషులు రాతి ఆయుధాలతో కొత్త ప్రాంతాలకు సంచరిస్తూనే ఉన్నారు. అప్పుడే ఒక విచిత్రం జరిగింది. మానవప్రమేయం లేకుండానే జరిగిన ఒక పరిణామం రెండో గ్లోబలైజేషన్‌కు కారణమైంది. క్రీస్తుపూర్వం 10,000 ఏళ్ల నాటికి మంచుయుగం ముగిసింది. వాతావరణం వేడెక్కింది. వ్యవసాయానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. జంతువులను మచ్చికచేసుకోవటం మొదలైంది. ఆహార అన్వేషణ పోయి ఆహార ఉత్పత్తి మొదలైంది. స్థిరనివాసం కోసం గ్రామాలు ఏర్పడ్డాయి. శ్రమవిభజన సర్వసామాన్యమైంది. దీన్నే కొత్తరాతి యుగంగా పిలిచారు. ఇది ఏడువేల ఏళ్లు (క్రీస్తుపూర్వం 10,000 నుంచి 3,000 వరకూ) కొనసాగింది. సుదూరప్రాంతాలతో వ్యాపారాలు కూడా మొదలయ్యాయి. గ్రామాల మధ్య వస్తుమార్పిడులూ సాధారణమయ్యాయి. వ్యవసాయ గ్రామాలు విస్తరిస్తున్న కొద్దీ ఆదిమతెగలతో యుద్ధాలూ మొదలయ్యాయి. మార్పును అంగీకరించకుండా పాతజీవితాన్ని అంటిపెట్టుకున్న తెగలు ఆ యుద్ధాల్లో అంతరించటమో, దూర ప్రాంతాలకు తరలివెళ్లటమో జరిగింది. కొత్త జీవితాన్ని అంగీకరించిన తెగలు వ్యవసాయాన్ని నేర్చుకుని గ్రామాల్లో కుదురుకున్నాయి.

రాగి, కాంస్యం లాంటి లోహాల వాడకంతో సమాజం కొత్త మలుపు తిరిగిందని మనందరమూ భావిస్తాం. కానీ వాటి కంటే గుర్రాలను మచ్చికచేసుకోవటంతోనే ప్రపంచీకరణ మూడో యుగం మొదలైందని శాక్స్ కొత్త ప్రతిపాదన చేశారు. ఆ అశ్వయుగం క్రీస్తు పూర్వం 3000%-%1000 వరకూ అంటే రెండువేల ఏళ్లు కొనసాగింది. దీని అర్థం తదనంతర కాలంలో గుర్రాల పాత్ర తగ్గిందని కాదు. వేరే ఇతర పరిణామాలకు ప్రాధాన్యం లభించింది. అశ్వయుగంతో రథాలు వాడుకలోకి వచ్చాయి. గుర్రాలపై సవారీ మొదలైంది. సుదూర ప్రాంతాల మధ్య సమాచార సౌకర్యాలు మెరుగుపడ్డాయి. నేలను దున్నటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. ఇక గుర్రాల ప్రవేశంతో యుద్ధరీతులే మారిపోయాయి. తెగల పెద్దల పెద్దరికం స్థానంలో రాజులు వచ్చి రాజ్యాలు ఏర్పడటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. మంచి గుర్రాలు అందుబాటులో ఉన్న రాజ్యాలు ఇతర ప్రాంతాల మీద ఆధిపత్యాన్ని సంపాదించాయి. గుర్రాలతోనే గ్రామాలపై ప్రభుత్వాలు అదుపుఆజ్ఞలను సాధించగలిగాయి.

## సీఎం రేవంత్ ఆదేశిస్తే రాజీనామా:

# ఎమ్మెల్యే దానం నాగేందర్

మొదటి పేజీ తరువాయి

"రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తాను. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుంది" అని దానం నాగేందర్ అన్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి



భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు.

ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.

మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి. ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి.

శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ పక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆందోళలనకు దిగుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల నిరసనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటల పాటు ఆలస్యం కావడంతో అయ్యప్పలు ఆందోళనకు దిగారు. ఇండిగో విమానం గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి

వెళ్లాల్సి ఉంది. ఈ విమానంలో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు సాయంత్రమే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే, విమానం శుక్రవారం ఉదయానికి కూడా బయలుదేరకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలుగా తాము విమానాశ్రయంలోనే ఉన్నామని, విమానం గురించి తమకు సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, ఇండిగో విమానాల రద్దు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు, మూడు రోజులుగా విమానా సర్వీసులు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.

# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ



మొదటి పేజీ తరువాయి

మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

# పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

మొదటి పేజీ తరువాయి

తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా



మొదటి పేజీ తరువాయి




అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్టాల్లో్ర నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి

మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు.

ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

తెలుగు-వెలుగు
శనివారం డిసెంబర్ 6 2025


## రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం సంసిద్ధం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/కొమరిపాలెం):** రైతు పండించిన ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 3,350 కోట్లు ధాన్యం నిమిత్తం రైతులకు చెల్లించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం బిక్కవోలు మండలం కొమరిపాలెం రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్లో ఒక ఎకరానికి 156 కేజీలు యూరియా వాడవలసి ఉందని దానికి అదనంగా మూడు నాలుగు రెట్లు యూరియా వాడటం వల్ల ఆహారం విషతుల్యం మౌతుంది, ఖర్చు పెరుగుతుందని ఆదాయం తగ్గుతుందని అన్నారు. ఎక్కడ యూరియా కొరతలేదని కృత్రిమ కొరత సృష్టించడానికి వైసిపి నేతలు ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. వ్యవసాయ, నీటిపారుదల, రహదారులు,భవనాల శాఖ ఉనికే లేకుండా వైసిపి ప్రభుత్వ హయాంలో చేశారని ఎమ్మెల్యే వ్యంగ్యంగా అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, విద్య వ్యవస్థ,ధాన్యం కొనుగోలు వంటి ఏ విషయం పైన అయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరం అయితే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/మార్కండేయ పురం):**




జ్ఞాపకాలను పంచుకోవడానికి, బంధాలను బలోపేతం చేసుకోవడానికి, ప్రేమను పంచడానికి ఒక అద్భుతమైన సమయమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మార్కండేయ పురంలో అనపర్తి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే సత్తి పాల్గొని ప్రసంగించారు.అనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి బొకే అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారా కుమారి, ఎంపీటీసీ బండారు శ్రీను, కానూరి కృష్ణ, తేతలి బుల్లి రెడ్డి, మాదాబత్తుల శంకర్ బాబు, మల్లిడి సోమిరెడ్డి, మల్లీ గోపి తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం అనపర్తి ద్వారంపూడి బుల్లెమ్మాయి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో రూ.23.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన లైబ్రరీ భవనం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.శుక్రవారం ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా పథకం కింద ఏర్పాటు చేసిన లైబ్రరీ భవనం,రూ.7.16 లక్షలతో ఏర్పాటు చేసిన పాల్ (పిఏఎల్) ల్యాబ్, ఐటీసీ, 1977-78 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు భాగస్వామ్యంతో రూ.9 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి సొసైటీ చైర్మన్,మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), పోతంశెట్టి సుభాషిని, ప్రసాద్ రెడ్డి ఇంకా పలువురు ఎన్డిఏ నేతలు పాల్గొన్నారు.



## గోపాల్ నగర్ లో బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని గోపాల్ నగర్ లోని 80 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది ఏళ్ళ కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నియోజకవర్గంలోని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని ఎక్కడికి అక్కడ బీటీ రోడ్లు సిసి రోడ్లు,ఓపెన్ జిమ్ము పార్కులు, ఇండోర్ స్టేడియంలు,అండర్పాస్ బ్రిడ్జిలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరైన పనులు కూడా పెండింగ్లో పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూరా... కబ్జాలాపూరా...?




- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న కుత్బుల్లాపూర్ లో 100 పడకల ఆసుపత్రి కూడా నిర్మించాలేరా...
- జగద్గిరిగుట్ట బస్సు డిపో, మెడికల్ కాలేజీ ఏర్పాటు కలేనా...?
- కబ్జాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లెవా...?
- పరికి చెరువు కబ్జాపై నోరు విప్పని హైడ్రా రంగనాథ్
- కుత్బుల్లాపూర్ లో జనం బాటలో కల్వకుంట్ల కవిత ఫైర్..





కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ను కాస్త కబ్జాలాపూర్ గా పేరు మారిస్తే బాగుటుందేమోనని ఇక్కడి కబ్జాలు చూస్తే అర్థం అవుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జనం బాటలో భాగంగా శు క్రవారం జాగృతి బిసి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆధ్వర్యంలో శాపూర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది, రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాజులరామారంలో గల పరికి చెరువును, సూరారం లోని లింగం చెరువును పరిశీలించి చెరువు అక్రమణలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మల్లంపేటలో జాగృతి లోకి నూతనంగా చేరిన వారికి ఆమె కండువా కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. చర్చి గాగిల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను జాగృతి నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ... 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన పరికి చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయిందని చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారని తెలిసిందని అగ్రహం వ్యక్తం చేసింది. పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారని ఈ కబ్జా ల తతంగం లో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారన్నారంది.ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయని, ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారని ఇది గతపాలకుల, అధికారుల అలసత్వం అని ఏద్దేవా చేసింది.? ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసిందని,హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదన్నారు. ఆయన అండదండలతోనే చెరువుల కబ్జాలు జరిగయన్నారు. పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో జగద్గిరిగుట్ట బస్సు డిపో ను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిన ప్రజాప్రతినిధులకు ఇప్పటి వరకు ఏర్పాటు చేసే సోయిలేదా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీ మంజూరైన దానిని ఏర్పాటు చేసే దమ్ము కూడా ఇక్కడి నాయకులకు లేదా అని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని డిమాండ్ చేసింది. ప్రజల పక్షానే జాగృతి పోరాటం చేస్తుందని... పేదలకు న్యాయం చేయకుండా మోసం చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాగిడి వెంకటరామిరెడ్డి, అధికార ప్రతినిధి పడాల మనోజ్, శీలం వీరేందర్, సీతారాం, సంధ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర్ చారి మృతికి నిరసనగా గాంధీ ఆస్పత్రి వద్ద బీసీ నేతల ఆందోళన...

- నేతలను అరెస్టు చేసిన పోలీసులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** గురువారం పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు పాల్పడి సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయి ఈశ్వర్ చారి(30) మృతి చెందాడు. సాయి ఈశ్వర్ చారి సొంత ఊరు సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండలం, పోచారం విలేజ్ కాగా ఇతనికి భార్య కవిత తోపాటు తల్లి ప్రమీల, ఇద్దరు కూతుళ్లు ఓ కొడుకుపెద్ద ఉన్నారు. సాయి ఈశ్వర్ చారి బ్రతుకుదెరువు కోసం జీడిమెట్ల సమీపంలోని జగద్గిరిగుట్ట నివాసం ఉంటూ క్యాబ్ డ్రైవర్ గా పని



చేస్తున్నాడు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం జగద్గిరిగుట్టలోని సాయి ఈశ్వర్ చారి ఉండే నివాసనికి తరలించి అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతంఅమలు చేయాలని ఆత్మహత్యకు పాల్పడినట్లు బీసీ సంఘాల నాయకులు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ధర్నాలు,ఆందోళనలు చేయగా పోలీసులు అరెస్టులు చేశారు.అరెస్ట్ ఐన వారిలో టీఆర్పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగని హరిశంకర్ గౌడ్ , జాజుల శ్రీనివాస గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, వర్కింగింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు విజయ్ లక్ష్మి వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకి కార్యనిర్వహణ కార్యదర్శి పద్మ జనరల్ సెక్యూరేటరు కృష్ణ పటేల్ వివీద పోలీస్ స్టేషన్ తీపి సాయంత్రం 6 గంటలకు రాంగోపాల్ పోలీస్ స్టేషన్ లో వదిలిపెట్టారు.

# ప్రభుత్వ ప్రచార వేదికగా రైతన్నా..మీ కోసం

- అబద్దాలలో ఆరితేరిన ముఖ్యమంత్రి: మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** అరచేతిలో వైకుంఠం చూపించి, అబద్దాలతో మోసం చేసి రైతు చెవిలో పూలు పెట్టడంలో ఆరి తేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్నా-మీకోసం అంటూ గొప్పలు చెప్పుకునేందుకు వేసిన ఎత్తుగడలు విఫలమయ్యాయని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయ శాఖ నిర్వహించిన రైతన్నా-మీకోసం ప్రభుత్వ ప్రచార




వేదికగా మారిపోయిందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంతోపాటు పంచసూత్రాలు లక్ష్యంగా కార్యక్రమం రూపొందించి ప్రజా ప్రతినిధులు అందరూ ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించిన ప్రస్తుత పరిస్థితుల్లో గిట్టుబాటు ధరలు లేక ఆవేశంతో రగిలిపోతున్న అన్నదాత వద్దకు వెళితే ఆగ్రహం తప్పదని కూటమి నేతలు భావిస్తున్నారని దీంతో రైతుల గడపలు తగ్గడానికి కూటమి నేతలు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రైతులకు సీఎంఆర్ ద్వారా ధాన్యం బస్తాకు రూ.1800 రావాల్సి ఉండగా రూ. 1400 నుండి 1450 వరకు మాత్రమే వస్తుందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టిన చాలా మంది రైతులకు అనేక కారణాలతో పథకం దూరమైందని, ఇటీవల తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్నప్పటికీ పరిహారం అందించలేదని సత్తి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతన్నకు వెన్ను దన్నుగా నిలిచామని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

# ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం... పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక ఘంటసాలను స్మరించుకునే ఉంటుందని, ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం అని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆరెకపూడి గాంధీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి,కళ పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక, ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని , ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం, ఘంటసాల పాటలు అజరామరం అని కొనియాడారు.

ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన సీనియర్ పాత్రికేయులు



వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్లు అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కడారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును అభినందించారు. ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి అలరించింది.

# మంత్రి పొంగులేటి స్వగ్రామంలో ఏకగ్రీవం

- పార్టీలకతీత నిర్ణయం.... కాంగ్రెస్ అభ్యర్థికే సర్వసమ్మతి
- నారాయణపురం సర్పంచ్‌గా గొల్లమందల వెంకటేశ్వర్లు ఖరారు
- మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం



**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. మండల పరిధిలో మూడో విడతలో జరగాల్సిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గొల్లమందల వెంకటేశ్వర్లు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ లేకుండానే ఫలితం తేలిపోయింది.

**- గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం**

ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనబెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు.

**- మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం**

ఈ ఏకగ్రీవానికి మంత్రి సోదరుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని ఏర్పరిచారు. దీంతో పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే దిశగా మార్గం సుగమమైంది.

- మంత్రి పొంగులేటి అభినందనలు... ప్రజల్లో హర్షం

ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం అభివృద్ధి పథంలో ఇది శుభ సూచికమని మంత్రి వ్యాఖ్యానించారు. స్వగ్రామం ఏకగ్రీవం కావడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరుస్తోంది.

# మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై నిజ నిర్ధారణ

**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**



మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై నిజ నిర్ధారణకు వెళ్లిన ఉస్మానియా యూనివర్సిటీ,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను అక్రమ నిర్బంధం చేయడానికి CPI MLC నెల్లికంటి సత్యం తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా హైదరాబాదులో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు స్పందిస్తూనే ఉంటారు అదేవిధంగా మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం కోసం వారు ముందుగానే మావోయిస్టులకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, ఆంధ్రప్రదేశ్ డీజీపీకి బహిరంగంగానే లేఖలు రాశారని గుర్తు చేశారు.
ఆ నేపథ్యంలోనే శుక్రవారం రోజు ఉదయం చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వారు వెళుతున్న వాహనాలను ఆపి విద్యార్థులను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్బంధించడాన్ని అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు.తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# ఏఐ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం:

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**




ఆస్ట్రేలియాకు చెందిన డీకిన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కృత్రిమ మేథకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయడానికి తెలంగాణా ప్రభుత్వం శుక్రవారం నాడు కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే ఈ తరహా నైపుణ్య శిక్షణ కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్) మొట్టమొదటిది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా మంత్రి జూలియన్ హిల్ తో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల బాబు ఎంఓయు వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. డీకిన్ అప్లయిడ్ ఆర్టిఫిషియల్ ఇన్ స్టిట్యూట్ ఈ ఎక్సలెన్స్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తుందని ఆయన వివరించారు. కాలేజిల నుంచి అకడమిక్ గ్రాడ్యుయేట్లను కాకుండా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో కూడిన ప్రతిభావంతులను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్టు ఆయన చెప్పారు. విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పాలన, ఆరోగ్యం, విద్య, ఐటీ, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మెటల్స్ రంగాల్లో పరిశోధన, నైపుణ్య శిక్షణ అందజేయడానికి ఈ సెంటర్ ఎక్స్ లెన్స్ ఉపయోగపడుతుంది. డిజిటల్ ఇండియా భవిష్యత్తుకు తెలంగాణా ముఖ ద్వారం కానుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.
"రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో కూడా నైపుణ్య శిక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాను సందర్శించిన సందర్భంగా డీకిన్ యూనివర్సిటీని రాష్ట్రంలో క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించాం. తెలంగాణాలో నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉంది. దీనికి ఈ ఎక్స్ లెన్స్ సెంటర్ సేవలు మరింత ఉపయోగపడతాయి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులకు తమ దేశంలో ఉన్నత స్థాయి నైపుణ్యాల్లో శిక్షణ అందించడానికి కూడా ఆస్ట్రేలియా అంగీకరించింది".
ఎంఓయు కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు ఐ. సాయిక్రిష్ణ, ఆస్ట్రేలియా ప్రతినిధులు క్యామ్ గ్రీన్, కరేన్ సాందర్ కాక్, నథానియెల్ వెబ్, స్టీవెన్ బిడిల్, హిల్లరీ మెక్ గీచి, స్టీవెన్ కానోలీ, విక్రం సింగ్, ఐటీ శాఖ చీఫ్ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్మాణాత్మకంగా నాణ్యతతో దీర్ఘకాలం మన్నికతో ఉండేలా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో రూ 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ఆయన శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకొరగా చేపడుతున్న ఈ పనులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిధులు తక్కువైతే అవసరమైన పక్షంలో తాము ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామని నాణ్యత లోపంతో గాని అరకొరగా కానీ పనులు చేపట్టవద్దని రమేష్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్,గంధం రాజు, ఫణీంద్ర ,అరవింద్ రెడ్డి, పొడుగు అప్పారావు ,శివ చౌదరి, రజిత, రామకృష్ణ, రాజు ముదిరాజ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# దాడి కేసులో నిందితున్ని అరెస్టు చేసిన తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్




**తెలుగు వెలుగు మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 5:**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు యువకులు గొడవపడ్డారు వీరిలో సాయి సృజన్ ను గాయపరిచిన శ్రీ నిఖిల్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు ఎన్నికల సమయంలో గొడవలకు కారణమైతే కఠిన చర్యలు తప్పవని, యువత గొడవలకు దూరంగా ఉండాలని భవిష్యత్తులో కేసులు పడితే చదువులకు ఆటంకం కలుగుతుందని తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఎస్సై కిరణ్ కుమార్ తెలియజేశారు

# ఇందిరమ్మ ఇల్లు బిల్లు కోసం పంచాయతీ కార్యదర్శి లంచం




- ఏసీబీ వలలో కన్నెపల్లి అధికారి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 5:**

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి గ్రామలో పంచాయితీ కార్యదర్శి గొల్లపల్లి రాజ్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు బిల్లు ఇప్పించేందుకు పదివేలు లంచం డిమాండ్ చేయగా లబ్ధిదారుడు అంత ఇచ్చుకోలేనని ఐదు వేలు మాత్రమే ఇవ్వగలరని చెప్పి ఏసిబీ అధికారులను ఆశ్రయించగా పథకం ప్రకారం అతనిని బెల్లంపల్లి పట్టణంలో పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఏ అధికారైన లంచం అడిగితే వెంటనే ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు

# సొంతూరు పై కొత్త ప్రేమలు మట్టితో ముస్తబు

## - ఎలక్షన్లు వస్తే గాని గుర్తురాని పల్లెటూరు

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 5**

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ఏళ్లు గడిచినా గుర్తుకురాని పల్లెటూరి అభివృద్ధి స్థానిక ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా మట్టితో అభివృద్ధికి నోచుకుంటున్న అనంతసాగర్ గత 15 ఏళ్లలో అసలు ఎక్కడ లేని అభివృద్ధిని ఈ స్థానిక ఎన్నికల నేపథ్యంలో చేపట్టారు గత పాలకులు ఇటుక పై ఇటిక పెట్టి వదిలేస్తే ఇప్పుడు ప్రభుత్వం రాకముందుకే దానికి మట్టితో అస్తర్కారి చేస్తున్నారు, మరియు మూడు సంవత్సరాలుగా శివాజీ విగ్రహానికి నోచుకోని అనంతసాగర్ గ్రామం ఇప్పుడు కొత్తగా విగ్రహాన్ని చూసే భాగ్యం కలిగింది మరి ఎప్పుడూ లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు పుట్టిందో తెలియకపోవడం వింతగా ఉందన్న అనంతసాగర్ గ్రామస్తులు గ్రామం అనేది ఒక నదిలో ప్రవహించాలి గాని అభివృద్ధికి అడ్డుగోడ కాకూడదు అలాంటి గ్రామానికి అభివృద్ధి అనేది లేకుండా పోయింది దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాన్నిగా కేంద్ర ప్రభుత్వాలు తెలియక ప్రజల సతమతమయ్యారు అభివృద్ధి కోసం అడుగుతే పైనుండి ఫండ్స్ రాలేవని వచ్చినా వీధిలైట్ లకే సరిపోయినాయని సమాధానం ఇచ్చారు వారిని అడుగుతే వీరి పేరు వీరిని అడుగుతే వారి పేరు అలా చెప్పుకుంటూ 15 సంవత్సరాలు గడిచాయి ఇప్పుడైనా ఏమైనా అభివృద్ధి చేస్తారని ప్రజలు కళ్ళకు పుల్లలు పెట్టుకుని చూస్తున్నారు,

# అయ్యప్ప యాత్ర ముగించుకొని వచ్చిన స్వాములను సన్మానించిన వడ్డేపల్లి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



అయ్యప్ప భక్తుల మహా పాదయాత్రలో భాగంగా అక్టోబర్ 19వ తేదీన సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ నుండి ప్రారంభమైన యాత్రలో, ఎల్లమ్మ బండ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన గుడ్ల మహేందర్ (రాజు) ఆయన కుమారుడు గుడ్ల వినయ్ పాల్గొన్నారు. భక్తి, నమ్మిక, శ్రద్ధలతో వారు శబరి కొండ మహా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసి,అయ్యప్ప స్వామి వారి పవిత్ర దర్శనం చేసుకొని సురక్షితంగా తిరిగి వచ్చిన సందర్భంగా శుక్రవారం కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయచర్మైన వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ఘనంగా సన్మానించారు. అయ్యప్ప స్వామి దయతో భక్తులకు సర్వమంగళాలు కలగాలని ఆశిస్తూ వడ్డేపల్లి రాజేశ్వరరావు అయ్యప్ప స్వామినీ ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల భాస్కర్ రావు,తీగలా కృష్ణ రావు ,గుణగంటి వాసుదేవ్ రావు తదితరులు పాల్గున్నారు.

# హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ...

- మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



నిజామాబాద్ జిల్లా బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు నివాసంలో హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.
ఈ సందర్భంలో దత్తాత్రేయ ప్రజా సేవలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజ అభ్యున్నతి కోసం పనిచేయాలనే సందేశాన్ని అందించారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ దత్తాత్రేయ సేవా పథాన్ని ప్రశంసించి, ఆయన జీవితం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి అయ్యప్ప ఏకాదశి వార్షిక ఉత్సవాలు ప్రారంభం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**

అనపర్తి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఏకాదశి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 4 ఉదయం గణపతి ఆరాధనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆలయ ప్రధాన తంత్రి శ్రీకృష్ణ నంబూద్రి నేతృత్వంలో ఉత్సవాలు జరుగుతున్నాయని ఆలయ ట్రస్ట్ తేతలి త్రినాధ్ రెడ్డి, సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి చెప్పారు. ప్రతిరోజు ఉదయాస్తమాన పూజలు, నిర్మాణ్య దర్శనం, అష్ట ద్రవ్య హోమం, ఉష పూజ, ఆతాళ పూజ, శ్రీ భూతలభలి, నవ కలశ పూజలు విశిష్టంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఏడవ తేదీ సాయంత్రం సహస్ర కలశంలో భాగంగా ప్రసవ్యశుద్ధి కలశార్చన,1008 కలశాలతో తాంత్రిక విధానంలో మంత్ర జల పాతం విశేషంగా నిర్వహించబడునని సాయంత్రం పురపాడు-పల్లి వేట ఉత్సవం జరుగుతుందని త్రినాథ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 8 ఉదయం 8 గంటల నుండి కలభ సహిత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం స్వామివారికి ఆరాట్టు ద్వజారోహణం, పడిపూజ, హరిహరాసనంతో ఈ సంవత్సరపు తిరిగి ఉత్సవాలు సమాప్తం అవుతాయని త్రినాధ్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# సూరారెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే నివాళులు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**



వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లమిల్లి సూరారెడ్డి (నల్లమిల్లి సూరయ్య) దశ దిన కర్మ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనపర్తి మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం, నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి తండ్రి నల్లమిల్లి సూరారెడ్డి.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ డి ఏ నేతలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా నుండి శబరిమల వరకు సైకిల్ యాత్ర

**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 5:**



మంచిర్యాల జిల్లా తాండూర్‌లో అయ్యప్ప మాల ధరించిన ఓ భక్తుడు శుక్రవారం శబరిమలకు సైకిల్ యాత్ర చేపట్టారు. తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామానికి చెందిన బాణాల వంశీకృష్ణ అనే అయ్యప్ప భక్తుడు మాలధారణ ధరించారు. శబరిమలకు సైకిల్ పై వెళ్లాలని ఈ భక్తుడు నిర్ణయించుకున్నాడు. మండల కేంద్రం ఐబీలో ఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో వీరి యాత్ర విజయవంతంకావాలని తోటి స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 7న మానవతావాది ఆధ్యాత్మిక నాయకురాలు దీదీ కృష్ణ కుమారి హైదరాబాద్ సందర్శన

» "మీ విధిని రూపొందించండి - మీ మార్గాన్ని ఎవరు రూపొందిస్తారు? మీరు చేస్తారు' అంశంపై ప్రసంగం

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
ప్రపంచ మానవతావాది, ఆధ్యాత్మిక నాయకురాలు, సాధు వాస్వానీ మిషన్ గ్లోబల్ హెడ్ దీదీ కృష్ణ కుమారి ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్, హైదరాబాద్ కొంపల్లిలోని సాధు వాస్వానీ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో 7వ తేదీ ఆదివారం సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు సికింద్రాబాద్ సిక్ విలేజ్ గల ఇంపీరియల్ గార్డెన్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'మీ విధిని రూపొందించండి - మీ మార్గాన్ని ఎవరు రూపొందిస్తారు? మీరు చేస్తారు' ('డిజైన్ యువర్ డెస్టిని హు షేప్స్ యువర్ పాథ్? యు డు') అనే అంశంపై దీదీ కృష్ణ కుమారి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని, ఆసక్తి కలిగిన వారు సంస్థ క్యూర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్ ట్రస్టీలు డాక్టర్ హరీష్ మీర్ చందని, హీరా రూపానీ లు హైదరాబాద్ కాచిగూడ వారి కార్యాలంలో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, నిపుణులు, గృహిణులు, విద్యావేత్తలు, ఆధ్యాత్మిక ఆకాంక్షకులు, విస్తృత సమాజంలోని ఇతర



సభ్యులందరినీ ఆకర్షిస్తుందని భావిస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తి, నేపథ్యం, పరిస్థితితో సంబంధం లేకుండా, అంతర్గత అవగాహన, ఆత్మవిశ్వాసం, క్షమ, కరుణతో కూడిన జీవనం ద్వారా వారి విధిని ఎలా పునర్ రూపకల్పన చేసుకోవాలనే అంశాలపై దీదీ కృష్ణ తన ప్రసంగంలో తెలియజేస్తారని వారు వివరించారు. ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించే ఈ కార్యక్రమంలో సభికుల ఎంపికలు, ఆలోచనలు, అంతర్గత వైఖరులు వారి జీవిత గమనాన్ని ఎలా రూపొందిస్తాయో అన్వేషించడానికి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. సాధు, తత్వవేత్త, విద్యావేత్త సాధు టి.ఎల్.వాస్వానీ ప్రపంచవ్యాప్తంగా మిషన్ మానవతావాద, మతాంతర వ్యాప్తిని విస్తరించిన అంతర్జాతీయంగా గౌరవించబడిన ఆధ్యాత్మిక గురువు దాదా జె.పి.వాస్వానీ ల సజీవ వారసత్వాలను దీదీ కృష్ణ కుమారి ముందుకు తీసుకువెళుతున్నారని తెలియజేశారు. ప్రజలందరి జీవితాల పట్ల గౌరవం, అహింస, సేవ, క్షమాపణ, మత సామరస్యం అనే సందేశం, క్షమాపణ, శాంతి, కరుణ కోసం ప్రపంచ ప్రచారం దీదీ కృష్ణ కుమారి లక్ష్యమని తెలిపారు. ఉన్నత విద్యావంతురాలైన దీదీ కృష్ణకుమారి లాభదాయకమైన వృత్తి పరమైన వృత్తిని ఎంచుకోగలిగే దశలో, ఆమె తన జీవితాన్ని మిషన్ పనికి, మానవాళి సేవకు అంకితం చేయాలని లక్షాన్ని ఎంచుకున్నారని తెలిపారు. సాధు వాస్వానీ మిషన్ ఆధ్యాత్మిక, నైతిక కార్యక్రమాలతో పాటు, మానవతా సేవలో విస్తృతంగా పాల్గొంటుంది. సంస్థ స్వచ్ఛంద సేవకులు, కేంద్రాలు ఆహార పంపిణీ, విద్యా సహాయం, ఆరోగ్య సంరక్షణ శిబిరాలు, విపత్తు ఉపశమనం, జంతు సంక్షేమంలో చురుగ్గా పనిచేస్తున్నాయి. కొవిడ్ మహమ్మారి, ఇటీవలి ఇతర సంక్షోభాల సమయంలో మిషన్ పెద్ద ఎత్తున ఆహార డ్రైవ్ వలస కార్మికులు, రోజువారీ వేతన జీవులకు సహాయం, అంతరాయాల వల్ల ప్రభావితమైన పిల్లలు, జంతువులకు మద్దతును నిర్వహించింది. దీదీ కృష్ణ కుమారి నాయకత్వం ఆధ్యాత్మికత, ఆచరణాత్మక వ్యక్తీకరణగా సేవ, నిస్వార్థ సేవ పట్ల బలమైన ప్రాధాన్యతనిస్తుంది" అని వారు వివరించారు.

# మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, రక్షణ సేవల అమలుపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించిన ఎంపీ డా. కడియం కావ్య

» మహిళా-శిశు అభ్యున్నతికి కేంద్ర పథకాల అమలు అత్యంత కీలకం
» ఎంపీ డా. కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, మహిళల రక్షణ సేవల అమలు రాష్ట్ర పురోగతికి కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ అంశాలపై లోక్‌సభలో శుక్రవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చారు. బేటీ బచావో బేటీ పడావో (బిబిబిపి), మహిళా శక్తి కేంద్రం, అంగన్‌వాడీ%-% పోషణ 2.0, వన్ స్టాప్ సెంటర్లు, 181 హెల్ప్‌లైన్ వంటి కార్యక్రమాల అమలును శాఖ నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బిబిబిపి పథకం వల్ల బాలికల విద్య, రక్షణ, నైపుణ్యాభివృద్ధిలో గణనీయ పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని పేర్కొన్నారు. 2022లో నిలిపివేసిన మహిళా శక్తి పథకానికి బదులుగా 'మిషన్ శక్తి'



అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా మహిళా అభివృద్ధి కేంద్రం (డి హెచ్ ఈ డబ్ల్యూ) అవగాహన కార్యక్రమాలు, పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. అంగన్‌వాడీ%-% పోషణ 2.0 ద్వారా పిల్లల పోషణ, ప్రీ-స్కూల్ విద్య, మౌలిక సదుపాయాల పురోభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో 35,769 అంగన్‌వాడీ సెంటర్లు శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలతో సిద్ధంగా ఉండడం వల్ల పోషకాహార లోపాలను సకాలంలో గుర్తించి చర్యలు తీసుకోవడం సాధ్యమవుతోందని చెప్పారు. మీల్స్, టేక్ హోమ్ రేషన్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వయోజన బాలికలకు జీవచక్ర విధానంలో పోషకాహారం అందుతున్నట్లు వివరించారు. మహిళలపై హింస నివారణలో వన్ స్టాప్ సెంటర్ల (ఓ ఎస్ సి) పాత్ర ముఖ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 36 ఓఎస్ సి లు 2015 నుంచి 77,858 మహిళలకు వైద్య, చట్టపర, మానసిక సహాయం వంటి సేవలు అందించాయని చెప్పారు. 181 మహిళా హెల్ప్‌లైన్ ఈ ఆర్ ఎస్ ఎస్ %-%112తో అనుసంధానమై 76,444 కేసుల్లో స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఈ పథకాలు వరంగల్ సహా గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగంగా అమలు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం తగ్గడం, లింగ వివక్ష తగ్గించే దిశగా ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

» కాజీపేటలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు మండల కన్వీనర్ కారు ఉపేందర్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే కార్మిక హక్కుల పోరాటాల రథసారథి సిఐటియు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు రాష్ట్ర మహాసభ పోస్టర్ కాజీపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్ మాట్లాడుతూ.. సిఐటియు ఆవిర్భావం నుండి కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల పక్షపాతిగా నిలిచిందని, కనీస వేతనం అమలు చేయాలని, ఎనిమిది గంటల పని విధానం కోసం, మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, హక్కులు కల్పించాలని అదేవిధంగా అసంఘటిత రంగా కార్మికులకు ప్రత్యేక చట్టం చేసి వారికి అన్ని రకాల హక్కులు కల్పించాలని, కార్మికులకు ప్రభుత్వం




అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అనేక విధాలుగా ఉద్యమాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా కేవలం యజమాన్యాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా ఆ చట్టాలను మార్చిందని, ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానం, యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, ఈఎస్ఐ పీఎఫ్ వంటి సౌకర్యాలు, కనీస వేతనం వంటి అనేక అంశాలు కార్మికులకు లేకుండా కేంద్ర ప్రభుత్వం చట్టంలో పొందిపరచిందని , కేంద్రం జారీ చేసిన జీవోలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని కార్మికుల హక్కులను హరించే ఆ లేబర్ కోడ్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, అసెంబ్లీలో చర్చించి కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలను ఆమోదించమని తీర్మానం చేయాలని అన్నారు,
ఇలాంటి కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై ఈ రాష్ట్ర మహాసభలో చర్చించి కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఆధ్వర్యంలో మరింత వేగవంతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని, ఈ మహాసభల జయప్రదానికి కార్మికులు, మేధావులు, విద్యార్థి, యువజనలు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు నాయకులు రామంచ సారంగపాణి, జంపాల రమేష్, ఓరుగంటి సాంబయ్య, దీప, రమ, తార పాల్గొన్నారు.

# మహిళల సౌకర్యాల విస్తరణకు ప్రైవేట్ బిల్లులు ప్రవేశపెట్టిన డా. కడియం కావ్య

» లోక్‌సభలో చరిత్ర సృష్టించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య
» మహిళల రక్షణ, సౌకర్యాలపై లోక్ సభలో ప్రైవేటు బిల్లులను ప్రవేశ పెట్టిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య


**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో రెండు కీలక ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు



అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్‌రూములు, తగిన ఆరోగ్య వసతులు కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని మొదటి బిల్లులో డా. కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఇక రెండో ప్రైవేట్ బిల్లులో ఒంటరి మహిళలు, వితంతువులు, ఆపన్నస్థితి లో ఉన్న స్త్రీలకు ప్రభుత్వంచే అత్యవసర సహాయం, ఆధార వేతనాలు, గృహ భద్రత, సామాజిక సంక్షేమ చర్యలు తక్షణం అందేలా ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ రెండు బిల్లులను లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా, మహిళా సాధికారత దిశగా ఇది మరొక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. వరంగల్ ఎంపీ ప్రవేశపెట్టిన ఈ బిల్లులు దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమానికి మార్గదర్శకంగా ఉండనున్నాయని మహిళ

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా.., శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో.. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
హనుమకొండ అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి వెంకట్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన రూ.60,000 లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. విద్యాశాఖ వ్యవహారానికి సంబంధించి ఈ లంచం తీసుకున్నట్లు సమాచారం. వెంకట్ రెడ్డితో పాటు మరో ఉద్యోగిని కూడా ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.



## తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీ-పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన 62, 63 డివిజన్ కార్పొరేటర్లు, నేతలు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ ని, టి-పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, శుక్రవారం 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ సయ్యద్ రజాలితో పాటు టి-పిసిసి వైస్ ప్రెసిడెంట్ నమిండ్ల శ్రీనివాస్, కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామిరెడ్డి, బంక సరళ, సంపత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, గొట్టుముక్కల రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రాంతి భరద్వాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అసిఫ్ పోగుల రాకేష్ మమ్మద్ బిలాల్ కురేసి తదితరులు పాల్గొన్నారు.



## తోట సుధాకర్ కు ఉత్తమ ప్రతిభా అవార్డు




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 5**
సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ తోట సుధాకర్ కు ప్రజాపక్షం దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభా అవార్డు లభించింది. హైదరాబాద్ లోని బండ్ల గూడలోని కేంద్ర కార్యాలయంలో పత్రిక 7వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు గాను తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సుధాకర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక, నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా.., సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ప్రజాపక్షం ఎడిటర్ మక్కెన సుబ్బారావు, నవచేతన కార్యదర్శి బి. మోహన్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, జీఎం మదన్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్ కుమార్, అసోసియేట్ ఎడిటర్ బి ఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలి సందేశం పంపిన సోనియాగాంధీ

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,డిసెంబర్5:**
తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక పాత్ర పోషించ నుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో సమ్మిట్ జరుగనుంది. ఇటీవలే సిఎం రేంవత్ కాంగ్రెస్ అగ్రనేతలకు ఆహ్వానాలు అందించారు. ఈ క్రమంలో సోనియా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపడం విశేషం. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొననున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు-వెలుగు

శనివారం డిసెంబర్ 6 2025

# గ్లోబల్ సమ్మిట్ భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన డిజిపి బి.శివధర్ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై అధికారులతో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం నాడు సమీక్ష నిర్వహించారు. అడిషనల్ డిజిపిలు మహేష్ ఎం భగవత్, డీఎస్ చౌహాన్, అగ్నిమాపక శాఖ డిజి విక్రమ్ సింగ్ మాన్, టీజిఐసి ఎండి శశాంక్, ఐ జి పి (పి %ఎ ఎల్) ఎం. రమేష్ లతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రకాల ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సుమారు 3 వేల మంది జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు గ్లోబల్ సమ్మిట్ కు రానున్నారని తెలిపారు. ఆహ్వానితులకు మాత్రమే డిసెంబర్ 8, 9 తేదీలలో అనుమతి ఉంటుందని గుర్తు చేశారు. ఆ తర్వాత నాలుగు రోజులు మాత్రం సాధారణ ప్రజలకు కూడా అనుమతి ఉంటుందని అన్నారు. విఐపి ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఉంటుందని గ్లోబల్



సమ్మిట్ జరిగే ప్రాంతంలో అడుగడుగునా నిఘా పెట్టేందుకు సుమారు వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిని సెంట్రల్ పోలీసు కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. నేటి సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తవుతాయనీ ఆయన అన్నారు. బందోబస్త్ విషయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

గ్లోబల్ సమ్మిట్ కి కావాల్సిన సదుపాయాలపై, బేరక్స్, మెస్, కిచెన్, మరుగుదొడ్లవంటి మౌలిక సదుపాయాల గురించి అధికారులతో చర్చించామని పేర్కొన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నామని వివరించారు. రహదారుల మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ వంటి వాటి కోసం ట్రాఫిక్ మార్షల్స్ పనిచేస్తారన్నారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు జరగకుండా ఆయా మార్గాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, సాధారణ ప్రజలు, ఇతర వాహనదారులకు రెండు రోజుల పాటు ఆయా మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ కి ఆహ్వానం



హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం ను కలిసి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన రైసింగ్ తెలంగాణ - విజన్ 2047 గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

# ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం

⊙PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరి లింగంపల్లి డిసెంబర్ 5 తెలుగు వెలుగు

సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు గారి 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ ,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి,కళ పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక, ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని , ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం, ఘంటసాల పాటలు అజరామరం అని PAC చైర్మన్ గాంధీ కొనియాడారు.

ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని PAC చైర్మన్ గాంధీ అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన పాత్రికేయ శిరోమణి



వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్ల అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కదారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్నాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును అభినందించారు. ప్రెకాస నిర్వాహకులు సబిత మల్లు, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి అలరించింది.

# టెర్రస్ పై గంజాయి మొక్కలు..

## మూడు నుంచి 6 మీటర్ల ఎత్తులో ఏపుగా పెరిగిన గంజాయి చెట్లు.ఇద్దరి అరెస్ట్..

హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు

మలక్పేట్ గంజ్ మిషన్ మార్కెట్లో ఒక భవనం టెర్రస్ పై బీహార్ కి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి మొక్కలను పెంచుతూ శుక్రవారం హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందికి పట్టుబడ్డారు. మహబూబ్ మిషన్ మార్కెట్ భవనంలో కింద మొత్తం మార్కెట్ షాపులుగా ఉన్నాయి. పైన టెర్రస్ లో బీహార్ కు చెందినటువంటి లవకుశ, బీష్మేష్ అనే ఇద్దరు అద్దెకు ఉంటున్నారు. టెర్రస్ పై గత ఆరు నెలలుగా గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని వేపుగా పెరిగిన అనంతరం గంజాయిగా మార్చి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. టెర్రస్ పై గంజాయి మొక్కలు పెంచుతున్నారనే సమాచారం అందుకున్నటువంటి హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది కలిసి టెర్రస్ పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో మూడు నుంచి 6 మీటర్ల ఎత్తులో పెరిగినటువంటి ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలు మూడు నుంచి 6 మీటర్ల ఎత్తులో పెరిగినటువంటి ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలతో పాటు 55 గ్రాముల ఎండు గంజాయి రెండు సెల్ఫోన్లను నిందితులను అరెస్ట్ చేశారు.

ఈ గంజాయి చెట్ల నుంచి సుమారు 10 కిలో కేజీల గంజాయి దిగుబడిగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎన్ఫోర్స్మెంట్ టీం అంచనాలు వేశారు.

నిందితులను గంజాయి మొక్కలను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# అభివృద్ధి పనుల కొరకు కలెక్టర్ గారికి ప్రతిపాదనలు

శేరిలింగంపల్లి డిసెంబర్ 5 తెలుగు వెలుగు

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు మరియు సీసీ కెమెరాల ఏర్పాటుకు 10,00,000/- పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి పంపిన మంజూరి పత్రాలను ఆదర్శ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందచేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆదర్శ్ నగర్ కాలనీ లో అభివృద్ధి లో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు SDF ఫండ్స్ ద్వారా మొత్తము 10,00 ,000/- పది లక్షల రూపాయల ఎమ్మెల్యే నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదనలు పంపడం జరిగినది అని , నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, చిన్న చిన్న సమావేశాలు, సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల



కల్పనకు కృషి చేస్తానని PAC చైర్మన్ గాంధీ గారు తెలియచేశారు .శేరిలింగంపల్లి డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు.

సీసీ కెమెరాల ను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని , కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని ,సీసీ కెమెరా ల ఏర్పాటు కు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని ,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని ,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని PAC చైర్మన్ గాంధీ అన్నారు , సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగినది అని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు . మహిళల,ప్రజల రక్షణకు,దొంగతనాలు అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రంలు ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని ,. ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు,నేరాలు జరిగినపుడు పోలీసులు నేరస్తులను గుర్తించడంలో మరియు కీలక సమయం లో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతాయి అని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ కాలనీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు 10 లక్షల రూపాయలు నిధుల మంజూరి కి సహకరించిన PAC చైర్మన్ గాంధీ గారి కి కాలనీ వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా PAC చైర్మన్ గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు .

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, G. V రావు, తంబీ, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తో

### ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ
### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ సందేశం
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు

హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు

2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక భూమిక పోషిస్తుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనుండడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక, ప్రాముఖ్యమైన ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కాదల్చిన వారికి ఈ సమ్మిట్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ-వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇస్తూ మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా గాంధీ ఈ లేఖలో ప్రస్తావించారు. తెలంగాణలోని మానవ వనరులు, సహజ వనరులు, ప్రజల వ్యాపార నైపుణ్యం, అంతర్జాతీయ ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని ఆమె తెలిపారు. సమ్మిట్లో పాల్గొనే వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి


హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి భౌతిక ఖాయానికి నివాళులర్పించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సాయి ఈశ్వర్ చారి భార్య, తల్లి, పిల్లలను ఓదార్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు సాయి ఈశ్వరాచారి ని బతికించుకోలేకపోయాం .. ఇది చాలా బాధాకరమైన విషయం బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనత కారణంగా ఇలా చేశాడని చెబుతున్నారు ని అన్నారు కేంద్ర, రాష్ట్రాల ద్రోహంపై మనం కొట్లాడాలి. కానీ ఇది పంథా కాద ని తెలంగాణ ఉద్యమంలోనే అనేక మందిని కోల్పోయాం.బీసీ రిజర్వేషన్లను బరిగిసి కొట్లాడి సాధించుకుందాం అని ప్రాణాలు ఇవ్వటం మాత్రం సరికాద ని తెలిపారు ఒక అక్కగా చేతులు ఎత్తి మొక్కి చెబుతున్నా.. బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం అని గత రెండేళ్లుగా మనం కొట్లాడుతున్నాం. అని అందరి సమిష్టి పోరాటం కారణంగా బీసీ బిల్లులు వచ్చాయి. రాష్ట్రపతి వద్ద బిల్లులు ఉన్నాయి. ప్రజా పోరాటాల ద్వారా వాటిని సాధించుకుందాం అని బీసీ బిల్లు ఘటం చివరి దశలో ఉంది. ప్రజా ఉద్యమాల ద్వారానే బిల్లు సాధ్యమవుతుంది. సాయి ఈశ్వరాచారి కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.అని చెప్పారు ఆయనకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం



ఆదుకోవాలి. సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాల ని వాళ్ల తమ్ముడికి ఉద్యోగం ఇస్తే కుటుంబాన్ని చూసుకుంటాడ ని మళ్లీ చెబుతున్నా. చావు అనేది సొల్యూషన్ కాదు. ఆ వైపు ఆలోచన చేయవద్దని కోరుతున్నా. అని ఖచ్చితంగా బీసీ బిల్లు సాధిస్తామని హామీ ఇస్తున్నా. ఈశ్వరాచారి మరణం దురదృష్టకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాల ని అన్నారు స్వర్ణకారులు తమ లక్ష్యం పట్ల ఎంతో కమిట్ మెంట్ తో ఉంటారు. తెలంగాణ ఉద్యమంలో కూడా శ్రీకాంతా చారి ప్రాణాలు అర్పించాడ ని ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమం కోసం జీవితాన్ని ఫణంగా పెట్టారు. ఈశ్వరాచారి కూడా స్వర్ణకారుల వృత్తి చేశాడు. బీసీ బిల్లు కోసం ప్రాణాలు అర్పించాడు. అయితే ప్రాణాలు ఇచ్చే పంథా సరికాదని విజ్ఞప్తి చేస్తున్నా అని చెప్పారు

# HMDA చారిత్రాత్మక వేలంపాట్ల సిరీస్ ముగింపు
# లమొత్తం ఆదాయం 3,862.8 కోట్లు చేరువ



హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు

హైదరాబాద్, ఇండియా

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ తన భూవేలంపాట్ల తాజా దశను విజయవంతంగా పూర్తి చేసింది. మోనిటైజేషన్ కార్యక్రమంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. 1.98 ఎకరాల గోల్డెన్ మైల్ స్థలాన్ని %COEUS% ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక్క ఎకరాకు 77.75 కోట్లకు పొందింది.స్థలం ప్రత్యేక ఆకారంలో ఉండటం ఈ ఫలితాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపింది. ఈ ఫలితంతో, వేలంపాట్ల ద్వారా HMDA మొత్తం ఆదాయం 3,862.8 కోట్లకు చేరింది. మెట్రోపాలిటన్ ప్రాంతంలో సమున్నత స్థలాలకు ఉన్న బలమైన డిమాండ్ను ఇది స్పష్టం చేసింది. HMDA యొక్క వేలంపాట్ల కార్యక్రమానికి ట్రాన్సాక్షన్ సలహాదారులుగా కుష్మాన్ & వేక్ఫీల్డ్, అలాగే %MSTC% ఈ-ఆక్షన్ ప్లాట్ఫామ్ మద్దతు అందించాయి. మొత్తం సిరీస్లో పారదర్శక, పోటీప్రధాన మరియు సమర్థవంతమైన బిడ్డింగ్ ప్రక్రియను వీరు నిర్ధారించారు.

ఈ విజయవంతమైన ఫలితాలు హైదరాబాద్ను భారతదేశంలో అత్యంత ఆకర్షణీయమైన రియల్ ఎస్టేట్ పెట్టుబడి గమ్యస్థానాల్లో ఒకటిగా మరింత బలపరుస్తున్నాయి.

# గ్లోబల్ సమ్మిట్ కు వస్తా..

**= హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు**
**= ఆహ్వానించేందుకు స్వయంగా వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్**
**= తెలంగాణలో అభివృద్ధి పనులపై ఇరువురి మధ్య చర్చ**
**= డెవలప్ మెంట్ అద్భుతమంటూ సుఖ్వీందర్ కితాబు**

**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు తప్పకుండా హాజరవుతానని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు హామీ ఇచ్చారు. ఈనెల 8, 9 తేదీల్లో తెలంగాణలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కు రావాలని ఆహ్వానించేందుకు శుక్రవారం



స్వయంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ..హిమాచల్ ప్రదేశ్ కు వెళ్లారు. ఈమేరకు సీఎం సుఖ్వీందర్ ను కలిసి ఈ సమ్మిట్ కు హాజరవ్వాలని ఆహ్వానించారు. అనంతరం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ అద్భుతమని ఈ సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ కితాబిచ్చారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్ర బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడంలో భాగంగా ఈ సమ్మిట్ ను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన పనులు కూడా చకచకా పూర్తవుతున్నాయి. తెలంగాణ రైజింగ్-2047 దార్శనిక పత్రాన్ని ఈ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నారు. ఈ సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని దాదాపు 3 వేల మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ నిపుణులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, దౌత్యవేత్తలు హాజరుకానున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను కూడా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించారు. సదస్సులో భాగంగా క్రీడా నగర ప్రాజెక్టులు, సినీ స్టూడియోలు, పర్యాటక భాగస్వామ్యాలు వంటి వివిధ రంగాల్లో అవగాహన ఒప్పందాలు కూడా కుదిరే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను దావోస్ సదస్సు తరహాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలకు కీలక వేదికగా ఇది మారనుంది.

## సదాశివపేట మండలం నందికంది, కోనాపుర్ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి ,హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

సదాశివపేట మండలం నందికంది, కొనాపూర్ గ్రామాలలో శుక్రవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం లో ఆమె పాల్గొన్నారు. నిర్మల జగ్గారెడ్డి రాక సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు నందికంది గ్రామం లో భారీ ర్యాలీ నిర్వహించారు. నందికంది సర్పంచ్ అభ్యర్థి రేచర్ల స్రవంతి విజయ భాస్కర్ రెడ్డి తరపున ఆమె ఇంటింటి కి వెళ్లి తమ అభ్యర్థి ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కోనాపూర్ గ్రామం లో సర్పంచ్ అభ్యర్థి



చిరంజి దశరథ్ తరపున నిర్మల జగ్గారెడ్డి ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ కి చెందిన అభ్యర్థి ని గెలిపిస్తే నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను చూసి ప్రజలు ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిడీసి చైర్మెన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, సదాశివ పేట మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, పిల్లోడి విశ్వనాథ్, అమర్ నాథ్ రెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా ఆపరేటర్లకు అద్భుత అవకాశం.

**⊙ఈపీ ఆపరేటర్లుగా ఎంపికకు సర్టిఫికెట్ల ధృవీకరణ మరియు ఇంటర్వ్యూల నిర్వహణ**

**హైదరాబాద్ డిసెంబర్ 05, తెలుగు వెలుగు**

సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా మహిళా కార్మికులకు అవకాశం కల్పించాలన్న సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచన మేరకు సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం తొలిసారిగా ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఇటీవలనే దరఖాస్తులకు ప్రకటన చేయగా మొత్తం 43 మంది మహిళా కార్మికులు దరఖాస్తు చేశారు. వీరిలో ఇంటర్వ్యూలకు 35 మంది హాజరయ్యారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎంపిక కమిటీ సభ్యులు జీఎం (సీపీపీ) ఏ.మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్



%డ% పిఎం శ్రీమతి కవితా నాయుడు, జీఎం (ఓసీపీ) పి.ఎలిషా, సీఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్, జీఎం (హెచ్ఆర్డి) ఆర్. విజయ ప్రసాద్, జీ ఎం (ఎంఎస్) బొజ్జా రవి మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఆదేశాల మేరకు మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా పనిచేయగలరు అనే ఉద్దేశం తో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించటం జరిగిందని ఇది ఒక గొప్ప అవకాశం కనుక ఎంపికైన అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన మహిళా అభ్యర్థులకు మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్/ హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో పోస్టింగ్ ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం సంస్థ ఛైర్మన్ చొరవతో సింగరేణి చరిత్రలో తొలిసారి కల్పించబడిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధి కి కూడా పాటుపడాలని కోరారు.

# కేటీఆర్ ది విషపూరితమైన ఆలోచన

**⊙ఎల్‌బి నగర్‌లో సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదా?**
**⊙అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు మంత్రిగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారు.**
**⊙హిల్ట్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్**

**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

హిల్ట్ పాలసీపై బి.ఆర్. ఎస్ విమర్శలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ ఆరోపణలపై విలేకరులు అడిగిన పలు



ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు.

హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బిఆర్ఎస్ పాలనలో వచ్చినవే, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేసిన సంగతి మరిచారా?గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేశారు, హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా?ఓఆర్ ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. అయ్య ముఖ్యమంత్రిగా కొడుకు పరిశ్రమల శాఖ మంత్రిగా కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్షన్ చేశారు. ప్రభుత్వ భూములు వేలం వేశారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌బి నగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పివి రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగింది. అక్కడ కెమికల్ ఫ్యాక్టరీ తోటి భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన కూడా చేశారు. ఈ కెమికల్ ఇండస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బిఆర్ఎస్ కాదా? ఈ ఫైలుపై అయ్య కొడుకులు సంతకాలు చేయలేదా? ఏ పాలసీతో ఈ కన్వర్షన్ చేశారు. ఐడిపిఎల్ లో కూడా ఇదే విధంగా చేశారు. కేటీఆర్ కడుపునిండా విషమేఉంది. విషం కక్కడానికి కూడా ఒక హద్దు, అదుపు, పద్ధతి ఉంటుంది. కేటీఆర్ ది కడుపుమంట. విషపూరితమైన ఆలోచన. హిల్ట్ పాలసీపై బిజేపీ , బిఆర్ఎస్‌ది ఒకే డ్రామా. స్క్రిప్ట్ రాసేది ఒకరు. డెలివరీ చేసేది మరొకర ని అన్నారు

## ప్రజా భవన్‌లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సమీక్ష

**⊙ప్రజా భవన్‌లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సమీక్ష**
**⊙ సమావేశం శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

తెలంగాణ దీర్ఘకాల భవిష్యత్ లక్ష్యాలు, గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా విజన్ డాక్యుమెంట్‌ను మరింత సమగ్రంగా, ముందుచూపుతో మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.విజన్ డాక్యుమెంట్‌ను ప్రజలకు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచి పారదర్శకతకు, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ సామర్థ్యాన్ని, అభిలాషను, వ్యూహాత్మక ప్రాధాన్యతను ప్రతిపాదించేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను రూపుదిద్దాలని స్పష్టం చేశారు.తదనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో కలిసి ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన సమ్మిట్ వార్ రూమ్‌ను సందర్శించి, సిద్ధతలు మరియు సమ్మిట్ కార్యకలాపాల పురోగతిని వివరంగా సమీక్షించారు.ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రివర్యుల సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జారండ్ సీఎం హేమంత్ సోరెన్ ను ప్రత్యేకంగా ఆహ్వానం



**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047? గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని జారండ్ సీఎం హేమంత్ సోరెన్ ను ప్రత్యేకంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

జారండ్ సీఎం నివాసం లో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం శ్రీ హేమంత్ సోరెన్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందజేశారు.

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు.

దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు ఈ భేటీ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు.

నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్ ను గ్లోబల్ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జారండ్ సీఎం కు వివరించారు.

# 1.1 కేజీల గంజాయి పట్టివేత.

**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

సికింద్రాబాద్ హింది కాలనీ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ సీ టీమ్ ఎస్సై మంజు సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో సోన్ యాదవ్ అనే వ్యక్తి వద్ద 1.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సోన్ యాదవ్ జార్ఖండ్ ప్రాంతానికి చెందిన వాడుగా గుర్తించారు. తన వినియోగం కోసమే గంజాయిని జార్ఖండ్‌ను తెచ్చుకున్నట్లు విచారణ వెల్లడయ్యింది.

నిందితుడని గంజాయి సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## గాంధీ ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అరెస్ట్

**హైదరాబాద్ డిసెంబర్5. తెలుగు వెలుగు**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి కి మద్దతు గా ఉదయం నుండి గాంధీ ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న వందలాదిమంది మంది సంఘాల కార్యకర్తలు సాయి ఈశ్వర స్వామి మరణం వార్త తెలుసుకొని ఆందోళన ఉధృతం చేస్తూ గాంధీ ఆసుపత్రి వద్ద బయట ఇచ్చిన వందలాదిమంది బీసీ సంఘాల కార్యకర్తలను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందాన్ని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ బిజెపిలే కారణం 42% రిజర్వేషన్లు అన్యాయం చేసినందుకే సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నారు లిఇది ముమ్మాటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన హత్య నేలిఅని లిరేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలే ఈ హత్యకు బాధ్యత వహించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసన లు వ్యక్తం లిసాయి ఈశ్వర్ మృతి తోటైన కేంద్రం రాష్ట్రం దిగి రావాలని సాయి ఈశ్వర్ మృతి పై పార్లమెంట్లో చర్చ జరగాల ని అన్నారు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఈ పార్లమెంటు సమావేశాల్లో నే ఆమోదించాల ని అన్నారు తక్షణమే సర్పంచ్ ఎన్నికలు నిలిపివేయాల ని బీసీ ద్రోహుల పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల నాయకుల ఇండ్లను ముట్టడించాల ని కాంగ్రెస్ బిజెపిలలో ఉన్న బీసీ నేతలు తమ పదవులకు రాజీనామా చేయాల ని సాయి ఈశ్వర కుటుంబాని కి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు వందలాదిమంది బీసీ ఉద్యమకారులను హైదరాబాద్ నగరంలో బొల్లారం తిరుమలగిరి అంబర్పేట ఉప్పల్ పోలీస్ స్టేషనులకు తరలింపు సాయి ఈశ్వర చారి మృతిపై అఖిలపక్ష పార్టీల వైఖరి ప్రకటించాలి తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నుండి జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రండి

**అసోం సీయంకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానం**



**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' గ్లోబల్ సమ్మిట్‌కు రావలంటూ అసోం సీయం హిమంత బిస్వా శర్మను.. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ నిర్వహిస్తున్న సందర్భంగా గువహాటిలో హిమంతను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. తెలంగాణ అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని నిలిపేలా చేస్తోన్న ఈ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి సీఎంకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావును అసోం సీఎస్ డా. రవి కోట(ఏపీ), అడిషనల్ సీఎస్ కళ్యాణ చక్రవర్తి (తెలంగాణ) కలిశారు.

# 1.1 కేజీల గంజాయి పట్టివేత.

**హైదరాబాద్ డిసెంబర్ 5 తెలుగు వెలుగు**

సికింద్రాబాద్ హింది కాలనీ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ సీ టీమ్ ఎస్సై మంజు సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో సోన్ యాదవ్ అనే వ్యక్తి వద్ద 1.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సోన్ యాదవ్ జార్ఖండ్ ప్రాంతానికి చెందిన వాడుగా గుర్తించారు. తన వినియోగం కోసమే గంజాయిని జార్ఖండ్‌ను తెచ్చుకున్నట్లు విచారణ వెల్లడయ్యింది. నిందితుడని గంజాయి సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
బోయిన్ పల్లి మండలం వర్ధవెల్లి శ్రీ దత్తాత్రేయ స్వామిని శుక్రవారం తెలంగాణ బిసి రెవెన్యూ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిడ్ మానేరు జలాశయంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయానికి మంత్రి పొన్నం ఆది శ్రీనివాస్ తో కలిసి బోటులో వెళ్లారు. లోక కళ్యాణం కోసం నిర్వహించే దత్తాత్రేయ ఉత్సవాల్లో భాగంగా మంత్రి, ప్రభుత్వ విప్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో సర్పంచ్ అభ్యర్థి మృతి

- ప్రజలకు సేవ చేయాలనే కల నెరవేరక ముందే కన్నుమూత
- ఆర్ అండ్ ఆర్ చింతల్ టానా గ్రామంలో విషాదం





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తన గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో, ఎంతో ఉత్సాహంగా సర్పంచ్ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించిన ఓ అభ్యర్థి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే... వేములవాడ అర్బన్ మండలం, చింతల్ టాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చెర్ల మురళి తన గ్రామ ప్రజలకు ప్రజాసేవ చేసేందుకు ఎన్నో కళలు కన్నారు. గ్రామాభివృద్ధికి మెరుగైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్న మురళి అర్థాంతరంగా తనువు చాలించడం అందరిని కలిసివేసింది.మురళి మరణం గ్రామానికి తీరని లోటని ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.

# ఏసీబీ వలలో డిప్యూటీ తహసీల్దార్



నల్గొండ జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరిన బాధితులు వివరాలు అందించినందుకు గాను రూ.15 వేలు డిమాండ్ చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ ఏసీబీని ఆశ్రయించిన సదరు బాధితులు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో ఏసీబీకి పట్టుబడ్డ చంద్రశేఖర్

# బీసీ బిడ్డ మృతి బాధాకరం.

- కేంద్ర,రాష్ట్ర విధానాల వల్లే అణచివేతలు, అరాచకాలు, ఆత్మహత్యలు.
- ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలి.
- పోరాటం ద్వారానే సత్ఫలితాలు..బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం.?
- బీసీ ఆజాదీ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్.






**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 05,**
బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇటీవల బీసీల పై అరాచకాలు, అణచివేతలు, ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని బీసీ ఆజాదీ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నల్గొండజిల్లాలో ఇటీవల జరిగిన సంఘటన మరువక ముందే హైదరాబాద్ లోని క్యూ న్యూస్ కార్యాలయం ఎదుట సాయి ఈశ్వర చారి అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం కలచివేసిందన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మృతి చెందాడని, దీనికి కారణం ఈ ప్రభుత్వాలే అని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ, అడుగడుగునా బీసీలను మోసం చేయడం జరుగు తుందని, నేడు రాష్ట్రంలో జరుగుతున్న ఆత్మహత్యలు, అరాచకాలు, అణచివేతలకు కారణం ఈ ప్రభుత్వాలే అని స్పష్టం చేశారు. బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుం దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలను రెండు ప్రభుత్వాలు ఘోరంగా మోసం చేశాయని, రానున్న రోజుల్లో బీసీల సత్తా చూపుతామని, బీసీలంతా ఐక్యంగా ఉండి తెలంగాణ ఉద్యమంమాదిరిగా ఒకతాటిపైకి రావాలని, ఈ ప్రభుత్వాల మెడలు వచ్చి మన హక్కులను సాధిద్దామని పేర్కొన్నారు. ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకొవద్దని, మనం అంతా ధైర్యంగా ఉండి రిజర్వేషన్లు సాధించి, మన కలలను సాకారం చేసుకుందాన్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ గా అంబటి జోజి రెడ్డి ఎన్నిక.




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 5**
ఆల్ ఇండియా పాడ్వర్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన అంబటి జోజి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలిపారు.శుక్రవారం రోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలియజేశారు. సమావేశం అనంతరం మీడియాతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, రాబోయే రాజకీయ పరిస్థితులకు పార్టీ సిద్ధతపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది అని తెలియజేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యకలాపాలను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, సభ్యత్వాన్ని విస్తరించడానికి, శక్తివంతమైన ప్రాతిపదికను ఏర్పరచడానికి పలు ముఖ్యమైన తీర్మానాలను రాష్ట్ర కమిటీ ఆమోదించారు. ముఖ్యంగా సభ్యత్వ పునరుద్ధరణ,లెవీ వసూలు కార్యక్రమం ప్రారంభం పార్టీ సిద్ధాంతాలపై నిబద్ధతతో పని చేసే మన్నించిన క్యాడర్ నిర్మాణం అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని,సభ్యుల నుండి సభ్యత్వ పునరుద్ధరణ, లెవీ వసూలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు. ప్రతి జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి,ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలు రూపొందించబడనున్నాయి అని అన్నారు.పార్టీ సిద్ధాంతం,చరిత్ర, ఉద్యమ పరంపర, ప్రజా సమస్యలపై అధ్యయనం, ఉద్యమ నైపుణ్యాలు, నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాల్లో పార్టీ నాయకులకు శిక్షణ ఇవ్వడానికి 2026 జనవరి 31లోపు రాష్ట్రస్థాయి పార్టీ పాఠశాల నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు.ఈ శిక్షణా శిబిరం ద్వారా కొత్త క్యాడర్ కు దిశానిర్దేశం, పాత క్యాడర్ కు పురోగతి స్పూర్తిని అందించడం లక్ష్యం గా పని చెయ్యాలి అని అన్నారు.సభ్యత్వ నమోదు , పునరుద్ధరణ కార్యక్రమం పూర్తయిన అనంతరం, పార్టీ యొక్క తదుపరి కార్యాచరణ, సంస్థాగత విస్తరణ, నాయకత్వ బలపరిచే వ్యూహాలు,ఎన్నికల ప్రణాళిక వంటి అంశాలపై చర్చించడానికి ప్రత్యేక రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే ముఖ్య తీర్మానం ఆమోదించబడింది అని అన్నారు.ప్రస్తుత రాష్ట్ర కమిటీ ఈ మొత్తం కార్యక్రమాలను పర్యవేక్షించనుంది సభ్యత్వ నమోదు నుంచి పార్టీ పాఠశాల నిర్వహణ వరకు,అన్ని సంస్థాగత చర్యలు సమన్వయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కామ్రేడ్ జోజి రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు.జిల్లాల మధ్య సమన్వయం, కార్యాచరణ వేగవంతం, పార్టీ సందేశాన్ని ప్రజలకు చేరవేయడం వంటి అంశాలు ఆయన పర్యవేక్షణలో కొనసాగుతాయి అని దేవరాజన్ తెలిపారు. సమావేశం ముగింపులో,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై పోరాటాన్ని మరింత బలపరచాలని, ప్రజా సమస్యల కోసం శక్తివంతమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా నిలవాలని అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యత్వం శ్రీకరణ పార్టీ నిర్మాణానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నా నియమాకానికి సహకరించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులకు,రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీలకు పేరుపేరు కృతజ్ఞతలు తెలిపారు.

# మూడో విడత నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నిలువలు చూసి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.





## నామినేషన్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట, హరిదాస్ నగర్, వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో వేములవాడ, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు విజయ ప్రకాశ్ రావు, సుజాత తదితరులు ఉన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో 42వ శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం

- అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 5**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలోని స్వయంభు పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 42 శుక్రవారాలుగా కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఈ శుక్రవారం (05-12-2025) భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది.
గ్రామ మాజీ సర్పంచ్ మోరే దేవమ్మ - మల్లేష్, ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి కొలిపాక రజిత - శ్రీనివాస్ నామినేషన్ సందర్భంగా విజయం దక్కాలని పెద్దమ్మ తల్లిని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గోనెల అఖిల్ ముదిరాజ్ మాట్లాడుతూ, స్వయంభుగా వెలసిన





పెద్దమ్మ తల్లి భక్తుల మనోకామనలు తీర్చే ఇలవేల్పుగా కొలువై ఉంటుందని, ఈ ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించడం తమకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాత్రి 8 గంటలనుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.
**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**
అయ్యప్ప దీక్ష స్వాములు %-% బండారి రవి స్వామి, కర్రె లింగయ్య స్వామి, శనిగరపు సదయ్య స్వామి, దూలం రాజయ్య స్వామి.
అమ్మ ఫౌండేషన్ సభ్యులు %-% గోనెల బిట్టు ముదిరాజ్, గోనెల స్వరూప, రాయణవేణి చిన్న అనిల్, రాయణవేణి రాజు, ముద్దసాని కుమారస్వామి, బండారి మల్లయ్య, నిమ్మల సదయ్య, రాయణవేణి అనిల్, కర్రె స్వామి, కర్రె రాజయ్య, కర్రె లింగయ్య, కొలిపాక ఎల్లయ్య.
అలాగే భగవత్ బంధువులు, గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ నేల దినోత్సవం - కిసాన్ మేళాతో జమ్మికుంటలో జరుపుకున్న కేవీకే

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 5,**
స్థానిక గ్రామ నవ నిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) లో ఈ రోజు ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా, అలాగే ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా ఘనంగా కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమానికి హాజరైన కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా. ఎన్. వెంకటేశ్వరరావు , సెధ్య విభాగ శాస్త్రవేత్త జె. విజయ్ మాట్లాడుతూ







ప్రపంచ నేల దినోత్సవం 2002లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్ ప్రతిపాదించిందని, 2013లో ఎఫ్ ఏ ఓ ఆమోదించగా, ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 5న అధికారిక ప్రపంచ నేల దినోత్సవంగా ప్రకటించిన విషయాన్ని వివరించారు. వారు నేల ప్రాముఖ్యతను వివరిస్తూ, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతిలో లభ్యమయ్యే కషాయాలు, ఆవు ఆధారిత సేంద్రియ పదార్థాలతో భూమిని ఆరోగ్యంగా ఉంచితే, మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యానికి, పంట ఆరోగ్యమే ప్రజల ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ అనుభవాలను కేవీకే శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. రైతులలో ఉన్న అపోహలను శాస్త్రవేత్తలు క్లుప్తంగా నివృత్తి చేసి, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలను వివరించారు.
**కార్యక్రమంలో పాల్గొన్న ఇతర శాస్త్రవేత్తలు:**
డా. యల్ మహేష్, జి. ప్రభాకర్, జి. వేణు గోపాల్, ఎ. ప్రశాంతి, డి. శ్రీనివాస్ రెడ్డి,
ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్,
బిఆర్సి ఇన్చార్జ్ మురళీధర్,
అలాగే 150మంది రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 5**

పడి పూజకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ.

పడిపూజ మహోత్సవంలో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.

కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (శనివారం) సాయంత్రం 6 గంటలకు చేపట్టే శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు, శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో పడిపూజ కార్యక్రమాన్ని కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పడిపూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. పూజ అనంతరం స్వాములకు, వచ్చే భక్తుల కోసం ఎలాంటి లోటుపాట్లు



లేకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. పడి పూజ నిర్వహించేందుకు దేవాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. ఆలయాన్ని, పరిసరాలను కూడా వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

మొదటగా వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య , తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించనున్నారు.

స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**కావేటి పరమేశ్వర్ గురుస్వామి పడిపూజకు**



**ఎంతో ప్రత్యేకత.**

36వ శబరిమల యాత్ర చేస్తున్న సందర్భంగా పరమేశ్వర్ గురుస్వామి గురించి

ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఎంతోమందికి మాల వేయించి, దీక్షకు సంబంధించిన నియమాలు, సందేహాలను నివృత్తి చేసే విషయంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామికి ఎంతో గుర్తింపు ఉంది. భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, ఉన్నత స్థితికి చేర్చడంలో కావేటి పరమేశ్వర్ గురుస్వామి కీలక పాత్ర పోషించడంతో, అనేక మంది అయ్యప్ప స్వామి భక్తులు పరమేశ్వర్ గురుస్వామిని దైవ సమానులుగా భావిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష, సమస్త భక్తజనుల ప్రయోజనాల కోసం చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది, ఇటీవలే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ 2025 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రం నుండి పరమేశ్వర్ స్వామిని ఎంపికచేసి కాంచీపురంలో అయ్యప్ప సేవ రత్న అవార్డు ను కూడా అందించారు. కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టే పడిపూజకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత, నిష్ఠ, సమయపాలన, క్రమశిక్షణ ఉంటుంది. పూజచేసిన, ఇరుముడికట్టిన ఎలాంటి దక్షిణ తీసుకోకుండా 36 సంవత్సరాలుగా ఉచితంగానే సేవ చేయడం విశేషం. పేద, ధనిక భేదాలు లేకుండా ఏ స్వామి పిలిచినా తమ ఇంటికెళ్లి పూజ, భజన కార్యక్రమాలు చేస్తూ సేవ చేస్తుంటారు.

వృత్తిరీత్యా విశ్రాంత ఉపాధ్యాయుడు అయినా పరమేశ్వర స్వామి టీచర్ గా ఉన్న సమయంలో కూడా అటు స్కూలుకు, ఇటూ విద్యార్థులకు కూడా విద్యా బోధనలు నేర్పుతూ తనకు తోచిన విధంగా సేవ చేస్తూ వచ్చారు. పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని తలచి పాఠశాలలకు తన మిత్రబృందం ద్వారా బెంచీలు, ఆర్వో ప్లాంట్, ప్రొజెక్టర్లు, అలాగే విద్యార్థులకు నోటు బుక్స్, టెక్స్ట్ బుక్స్ గైడ్స్, పెన్నులు కూడా అందించారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా టిఫిన్లు మరియు స్నాక్స్ కూడా అందించి వారిని ప్రోత్సహించారు. అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసి ఎన్నో వేల పడిపూజలు భజనలు చేస్తూ అయ్యప్ప గురుస్వామిలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని నూతనంగా అయ్యప్ప మాల వేసుకొని కన్నె స్వాములకే కాకుండా వివిధ అయ్యప్ప భక్తులకు కూడా ఆదర్శంగా నిలిచారు. గతంలో అయ్యప్ప స్వామిని మరియు దీక్షాపరులను కించపరిచినప్పుడు కూడా అనేక నిరసన కార్యక్రమాలను కూడా స్వాములందరితో కలిసి నిర్వహించారు. కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో కూడా అయ్యప్ప స్వామికి లక్ష దీపార్చన, సహస్ర ఘటాభిషేకం, అయ్యప్ప స్వామి సప్తాహ నామస్మరణం లాంటి తదితర కార్యక్రమాలను అయ్యప్ప స్వామి దీక్ష పరుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ సంవత్సరం 36వ శబరిమల యాత్ర చేస్తున్నటువంటి పరమేశ్వర్ గురుస్వామి యావత్ అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలుస్తారు.

# కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ : ప్రణవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి´రీంనగర్, డిసెంబర్ 5:**

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలే బలమైన పునాదులని, కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వడం పార్టీ ధ్యేయమని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం కరీంనగర్ ఇందిరా భవన్‌లో ఘనంగా జరిగింది. కార్యకర్తల ఊరేగింపులు, నినాదాలతో కార్యక్రమ స్థలం సందడిగా మారింది. హుజూరాబాద్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి కొత్త అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బల్మూరి





వెంకట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు అంజన్ కుమార్, బీసీ%-%ఎస్సీ%-%ఎస్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ**

యువతకు కాంగ్రెస్ పార్టీలో విశేష ప్రాధాన్యత లభిస్తోందని, గత డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ మంచి పని చేశారని, భవిష్యత్తులో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన పదవులు ఇవ్వాలని కోరారు. నూతన అధ్యక్షుడైన మేడిపల్లి సత్యంకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తూ, మరింత బాధ్యతతో ముందుకు సాగుతుందని ప్రణవ్ పేర్కొన్నారు.

# మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో చివరి రోజున జోరుగా నామినేషన్లు

- వెల్దుర్తి మాసాయిపేట మండలంలోనామినేషన్లు
- నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన
- తూప్రాన్ ఆర్డిఓ జయ చంద్రారెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 5**

మెదక్ జిల్లావెల్దుర్తి మాసాయిపేట మండలాల్లో చివరిది రోజైన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ముగిసింది వెల్దుర్తి మండలంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఎన్నికల కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి నామినేషన్ల స్వీకరణ స్క్రూటీ న్ల పరిశీలనపై సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు మాసాయిపేట మండలంలో సర్పంచ్స్థానాలు13ఉండగా66, వార్డులు106 స్థానాలకు255 నామినేషన్లు వచ్చినట్లు మండల రిటర్నింగ్ అధికారి విశ్వేశ్వర్ తెలిపారు.వెల్దుర్తి మండలంలో సర్పంచు స్థానాలు 23ఉండగా





138వార్డులు200 ఉండగా436 నామినేషన్లు వచ్చినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమాదేవి తెలిపారు.ఈఎన్నికల్లో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మైనుద్దీన్ సతీమణి నజ్మా సుల్తానా తన స్వగ్రామం బస్వాపూర్ సర్పంచ్ గా నామినేషన్ వేశారు. గత ఎన్నికల్లో ఇదే స్థానం నుండి ఎమ్మెల్యే తనయుడు పోటీచేసి ఓటమి చెందారు.నజ్మా సుల్తానా నగరంలోని నాన్నక్ నగర్ గోల్కొండ నుంచి కార్పొరేటర్ గా పనిచేశారు మాసాయిపేటలో టీపీసీసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఆవుల రాజిరెడ్డి సహచరుడు అత్యంత సన్నితుడు గ్రామ మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి భారీ కాన్వాయ్ తో రాజిరెడ్డి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.

# మానేపల్లి గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అందుగులపల్లి శ్రీనివాస్

- మద్దతు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 5**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంమానేపల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందుగులపల్లి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారునామినేషన్కార్యక్రమంలో జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసంప్రజల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న జిల్లా నాయకులు హనుమన్న గారినరేందర్ రెడ్డి గారికి స్థానిక ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభిస్తోందిమానేపల్లి గ్రామాన్ని గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం అన్నారు గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ పాలన పనిచేస్తుంది అని పేర్కొన్నారుసర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాఎగురవేద్దాం

మానేపల్లి అభివృద్ధి దిశగా బలమైన అడుగు పడ రోజులు దగ్గరలోనే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి అడుగు జాడలలో నడుచుకుంటూ మానేపల్లి గ్రామ అభివృద్ధిని కోసం తాను మానేపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే వారి ఆశయాలను నిదర్శనంగా తీసుకొని తాను గ్రామ అభివృద్ధి కోసం కృషి



చేస్తారని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అందుగులపల్లి శ్రీనివాస్ తెలిపారు శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నుండి మానేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాను నామినేషన్ వేయడం జరిగిందని హనుమన్న గారి నరేందర్ రెడ్డి గూడెం పోతిరెడ్డి సహాయ సలహాల ద్వారానే తాను కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడడం జరుగుతుందని అందుగులపల్లి శ్రీనివాస్ తెలిపారు ఆయన గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని వీడకుండా తాను కాంగ్రెస్ పార్టీ అంటే తన ప్రాణంగా భావించి ఇతర పార్టీలకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ తన కుటుంబ పార్టీగా భావించి కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే గ్రామ ప్రజల ఆశీర్వాదలతో మానేపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని తెలియజేశారు

# చివరి రోజు నామినేషన్ ల స్వీకరణలో ఘర్షణ

- శేషారెడ్డిపల్లి పంచాయతీ నామినేషన్ పై తండ్రీ కొడుకుల మధ్య ఘర్షణ.
- పోలింగ్ కేంద్రం కార్యాలయంలోనే తోపులాట
- నివారించిన పోలీసులు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 5**







వెల్దుర్తి మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో రస బసగా మారింది మండలంలోని శంషారెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ జనరల్ కు రిజర్వు కాగా ఆ గ్రామం నుండి ఒక్కడే సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడంతో చివరి క్షణంలో తన సొంత కొడుకు బానావత్ వినోద్ తన తండ్రి పైనే నామినేషన్ వేసేందుకు రాగాలు తాండవాసులు ఏకగ్రీవం చేసుకుందామని వారించారు వినోద్ అనడంతో అక్కడే ఉన్న గిరిజనులు ఆయనను నామినేషన్ వేయవద్దని తోయడంతో జరిగింది ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొవడంతో వారిని నివారించారు అప్పటికి మనస్థాపానికి అప్పటికి మనస్థాపానికి గురైన వినోద్ పత్రాలను వారి వద్ద చించి వేసి ఆరు బయటకు వచ్చారు ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ వేసేందుకు వచ్చిన వచ్చిన నాయకునికి రక్షణ కల్పించాల్సిన అధికార యంత్రాంగం ఈ తతంగం చూసి చూడనట్లుగా వివరించారు దీంతో యువకుడు వినోద్ అక్కడి నుండి వెళ్లిపోయారు చివరకు తన తండ్రి ఒక్కడే నామినేషన్ వేశాడు

# వేములవాడలో అగ్ని ప్రమాదం

- సుమారుగా 70 క్వింటాళ్ల పత్తి దగ్ధం
- షార్ట్‌సర్క్యూటే ప్రమాదానికి కారణం
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ పట్టణ భగవంతరావు నగర్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 70 క్వింటాళ్ల ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి పూర్తిగా కాలి బూడిదైంది.?యాదవ సంఘం సమీపంలో నివాసముంటున్న పెరుగు జలంధర్ ఇంటిలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి.ఇంట్లో నిల్వ చేసిన భారీ మొత్తంలో పత్తి ఉండడంతో అగ్ని వేగంగా వ్యాపించి క్షణాల్లోనే తీవ్ర నష్టం వాటిల్లింది.. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి సుమారు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.?? ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# నా బలం..బలగం గ్రామ ప్రజలే..

- గ్రామ సేవకుడిగా ఎల్లప్పుడూ మీతో ఉంటా.
- బర్దిపూర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీశైలం

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**



స్థానిక సమర పోరు జోరుగా కొనసాగుతోంది. ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం మండలం బర్దిపూర్ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సాయిబాబా బరిలో నిలిచి హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కానీ ఆ గ్రామంలో ఎవరి నోట విన్న గుసగుసల మాటలు మాత్రం గులాబీ దళం వైపే మొగ్గు చూపుతున్నట్లు స్పష్టంగా వినికిడి వినిపిస్తుంది. ఒక వైపు ప్రభుత్వం పై వ్యతిరేకత, మరోవైపు అభ్యర్థిగా పోటీలో ఉన్న అభ్యర్థి శ్రీశైలం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కాబట్టి అతడు సర్పంచ్ గా ఉంటే మాకు మేలు జరుగుతుందని ఉద్దేశంతో అతని గెలిపించుకోవాలని ప్రజల నోట వినిపిస్తుంది.

## అందోలును అభివృద్ధికి కృషి చేస్తూన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ..

**– జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల**





**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, తన కూతురు త్రిష మణికంఠల పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వారి జన్మదినోత్సవ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. జోగిపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె ఆధ్వర్యంలో రోగులకు చీరలు, పండ్లను పంపిణీ చేశారు. తండ్రి కూతుళ్ళ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడి ఆశీస్సులు వారికి ఉండాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దేరి రెండు సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ఎన్నో పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు జోగిపేట అనుపమతో పటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పల్లెల్లో జోరుగా గ్రామపంచాయతీ పోరు



**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
కొనసాగుతున్న గ్రామపంచాయతీ పల్లెపోరులో భాగంగా ఎన్నికల ప్రచారం సంగారెడ్డి జిల్లాలో హెూరాహెూరీగా జరుగుతుంది. ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సయ్యద్ అభేద బేగం, సంగమేశ్వర్ గౌడ్ లు బరిలో నిలిచారు. మొదటి విడత ఈనెల 11వ తేదీ ఎన్నికలు పోలింగ్ ఉండడంతో ఎన్నికల ప్రచారం ఇంటింటా జోరుగా కొనసాగుతుంది. బరిలో నిలిచిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు పార్టీ అభ్యర్థి ఇద్దరు ఇద్దరే ఒకరు యువ నాయకుడు కాగా, మరొకరు మాజీ సర్పంచ్ ఇద్దరు కూడా గ్రామంలో మంచి పట్టున్న వ్యక్తులే. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ మాకు మంత్రి గ్రామస్తుల మద్దతు ఉందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు నాదంటే నాదే అనే ధీమాను సైతం వారు వ్యక్తం చేశారు. సర్పంచ్ గా గెలుపొందితే ఈ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని అంటున్నారు. గ్రామంలో మరింకెన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు. ఇది ఇలా ఉండగా ఒక్కసారి యువకునికి అవకాశం ఇవ్వండని సంగమేశ్వర్ గౌడ్ కోరుతుండగా రెండోసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అబేధా బేగం అంటున్నారు. ఇక ఓటర్ మహాశయులు ఎవరని ఆదరిస్తారో వేచి చూడాల్సిందే.


## బొమ్మరం గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తా బొమ్మరం గ్రామ ఓటర్లు మళ్ళీ నన్ను

- సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి
- గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ అభ్యర్థి మట్టెల శంకర్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 5** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తాజా మాజీ సర్పంచ్ మట్టెల శంకర్ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు.వివరాల్లోకి వెళ్తే మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన మట్టెల శంకర్ స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బొమ్మారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల నామినేషన్ల కౌంటర్లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మట్టెల శంకర్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి తమ కుటుంబం నుండి సర్పంచ్ గా గెలిచి గ్రామాభివృద్ధికి తోడ్పడ్డామనీ గ్రామంలో అన్ని సామాజిక వర్గాలను సమన్వయంతో కలుపుకొని గ్రామాభివృద్ధికి శాయశక్తుల కృషి చేశామనీ,గ్రామ ప్రజలు ఈసారి కూడా తమకు సర్పంచ్ గా ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా నామినేషన్ వేయడానికి గ్రామ ప్రజలందరూ తమకు ధైర్యాన్నిచ్చి తోడుగా వచ్చిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా కోరారు.

## రష్యా నుండి భారత్ ఏఐ సదస్సుకు నిపుణుల హాజరు: భారత్‌కు పుతిన్ మద్దతు



భారత్–రష్యా వ్యాపార ఫోరమ్‌లో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. ఫిబ్రవరి 19–20 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'కు రష్యా ప్రతినిధి బృందాన్ని పంపుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ ఏఐ సదస్సుకు రష్యా హాజరుకానుండటం రెండు దేశాల మధ్య సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
ఉక్రెయిన్ యుద్ధం, పాశ్చాత్య ఆంక్షల నేపథ్యంలోనూ భారత్‌తో సత్సంబంధాలను కాపాడుకుంటూ ఏఐ వంటి భవిష్యత్ ఉన్న టెక్నాలజీల్లో రష్యా కలిసికట్టుగా ముందుకు సాగాలని పుతిన్ సంకల్పం స్పష్టమైంది.
ఈ సమిట్‌లో ప్రపంచ దేశాలతోపాటు రష్యా పాల్గొనడం వల్ల గ్లోబల్ ఏఐ గవర్నెన్స్‌లో భారత్ పాత్ర మరింత బలపడనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఘనంగా జోగిపేటలో మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు









**తెలుగు వెలుగు , సంగారెడ్డి, అందోల్ ప్రతినిధులు:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినాన్ని పురస్కరించుకొని శు క్రవారం శ్రీశైలం దేవస్థానం నుండి వచ్చిన వేద పండితులు సంగారెడ్డి లోని వైకుంఠపురం ఆశ్రమానికి వచ్చిన వేద పఠన విద్యార్థులు వచ్చి ఆశీర్వచనాలు మంత్రికి అందించారు. ఉదయం నుండి మంత్రి దామోదర్ రాజనర్సింహ అభిమానులు నివాసానికి తండోప తండాలుగా తరలివచ్చి వారి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిగా అభిమానులు తరలివచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ఓపికగా అభిమానులను కలిశారు. వారితో కలసి సంబరాలు జరుపుకున్నారు. జన్మదిన కేకు లను కట్ చేసి తన సంతోషాన్ని అభిమానులతో పంచుకున్నారు. అనంతరం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో పర్యటించారు. తన పుట్టినరోజు సందర్భంగా జోగిపేటలో ఉన్న కస్తూరిభా బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేజీబీవీ, నర్సింగ్ విద్యార్థినీలతో కలసి కేకు కట్ చేశారు. విధ్యార్థినిలతో కలసి భోజనం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా విద్యార్థినులకు భోజనం సైతం వడ్డించారు. బాలాజీ హాస్పిటల్ వారి అద్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును , బ్లడ్ డొనేషన్ క్యాంపులను మంత్రి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా కార్యకర్తలు , అభిమానులు జోగిపేటలోని శ్రీరామ గార్డెన్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను పంపిణి చేసారు. జన్మదిన వేడుకలకు తరలివచ్చిన వేలాది మంది అభిమానులు, నాయకులు నాయకులు కార్యకర్తలు, జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఏర్పాటుజోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఏర్పాటు చేసిన గజమాలతో మంత్రి దామోదర్ రాజనర్సింహను సత్కరించారు. భారీ బర్త్డే కేక్ ను తరలివచ్చిన అభిమానుల సమక్షంలో మంత్రి దామోదర్ కట్ చేశారు. తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి , మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్, సంగారెడ్డి జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు సుహాసిని రెడ్డి, అంజయ్య , మార్కెట్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి, కొప్పుల లక్ష్మి శేషా రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , నియోజక వర్గ ముఖ్య నాయకులు , అభిమానులు పాల్గోన్నారు.

# ఈశ్వర చారి మృతికి దుద్దిళ్ల శ్రీధర్ బాధ్యత వహించాలే...

- బీసీల జీవితాల్లో వెలుగుల కోసమే ఈశ్వర చారి ప్రాణాలు అర్పించిండు
- బీసీలు అబివృద్ధి చెందకుండా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీ
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 5** బీసీల కోసమే మానీఫెస్టో రాస్తున్నఅని ప్రగల్బాలు పలికిన మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈశ్వరా చారీ మృతికి బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్‌ల విషయంలో ఆత్మహత్య చేసుకుని వీరమరణం పొందిన ఈశ్వరా చారీ మృతికి సంతాపం తెలుపుతూ శు క్రవారంసాయంత్రం మంథని పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 81శాతం ఉన్న బీసీల జీవితాల్లో వెలుగులు రావాలని, విద్య ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్ రావాలని ఒంటిపై కిరోసిన్ పోసుకుని తన ప్రాణాలను అర్పించిన సాయి ఈశ్వరచారీ మృతికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం సాధించుకున్నా అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగా కాంగ్రెస పార్టీని నమ్మిన బీసీలు ఇప్పటికిఅణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రంగంలో అభివృద్ధి చెందకుండా దేశంలో బీసీలను నిర్వీర్యం చేస్తూ ముందుకువెళ్తున్న కాంగ్రెస్ పార్టీని అర్థం చేసుకున్న మేధావులు నోరు విప్పకపోవడం మూలంగానే ఈశ్వర చారి వంటివాళ్ల మరణానికి కారణమనే విషయాన్నిప్రతి ఒక్కరు గమనించాలన్నారు. 1953లో కాకా ఖలేల్కర్ కమీషన్, బీపీ మండల్ కమీషన్‌ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు బీసీలను అణగతొక్కడం ఆనవాయితీగా మారిందన్నారు. నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ రేవంత్‌రెడ్డివరకు బీసీలను అణిచివేయడంలో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు. ఎన్నికలకు ముందు బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్‌లు ఇస్తామని మోసం చేశారని ఇందులో మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కారణమన్నారు. ఇందులో నాడు నెహ్రూ ఇందిరాగాంధీ అయితే నేడు దుదిళ్ల శ్రీధర్ ఒక్కటే సామాజిక వర్గమన్నారు. ఎక్కువ శాతం ఉన్న బీసీలను సర్పంచ్ ఎంపీటీసీలకే పరిమితం చేస్తున్నారని, సీఎం, పీఎం కుర్చీలకు వస్తారని అణిచివేస్తున్నారని ఆయన వాపోయారు. ఆనాడు మానీఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్ ఈ కులంలో పుడుతా అనుకోలే ఈ కులంలో పుట్టినా మీకోసం మానీపెస్టో రాస్తున్నా అని ప్రగల్బాలు పలికిండని అన్నారు. మొదటగా ఎంబీసీ కార్పోరేషన్ పెడుతా అని బీసీలను వాడుకున్నడని, బీసీల రిజర్వేషన్ పక్కకు పెడితే ఒక్క కార్పోరేషన్ వేయలే ఒక్క కాంట్రాక్టర్‌లలో రిజర్వేషన్ కల్పించలేదన్నారు. బీసీ రిజర్వేషన్‌లు అంటే పార్లమెంట్‌కు పోయి రావాలే కానీ మీ చేతిలో ఉన్న విద్య ఉద్యోగాలు, కాంట్రాక్టలలో రిజర్వేషన్‌లలో ఇస్తానని ఇవ్వలేదన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఓటేసే యంత్రాలుగా ప్రజలను చూస్తన్నరే తప్ప ప్రజలకు మంచి జరుగాలే అభివృద్ధి చెందాలని ఆలోచించలేదని ఆయన అన్నారు. ఈశ్వరచారీ మృతికి కారణమైన మానీఫెస్టో చైర్మన్, రాష్ట్ర ముఖ్యంత్రి మర్డర్ కేసు పెట్లాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను వాడుకుని ఒక చావుకు కారణమైన వాళ్లు ఈ సమాజానికిసమాధానం చెప్పాలన్నారు. కానీ చనవిపోయి సాధించేది ఏమీలేదని బతికి మన ఓటు విలువ బలం గొప్పతనాన్ని చాటిచెప్పాలని ఆయన హితవు పలికారు. పేద వాడైనా కోటీశ్వరుడైనా తన ఓటు హక్కును సీక్రెట్‌గా వినియోగించుకోవాలని ఆనాడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అందిచారని గుర్తుచేశారు. దేశమంతా బీసీలకు వాడుకుని అధికారం చేజిక్కించుకోవాలని చూసిన కాంగ్రెస్‌కు బీహార్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు.ఆనాడు తెలంగాణ కోసం శ్రీకాంత చారీ ప్రాణ త్యాగం చేస్తే ఈనాడు బీసీల కోసం ఈశ్వర చారి త్యాగం చేశారని, ఆయన త్యాగం వృదా పోదని ఆయన అన్నారు...

# తలకొండపల్లి రిపోర్టర్ రాజేందర్ గుండెపోటుతో మృతి

– నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతలు..



**తెలుగు వెలుగు ప్రతినిధి రంగారెడ్డి,డిసెంబర్ 05:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెట్రో ఈవినింగ్ దినపత్రిక రిపోర్టర్ తకేలపల్లి రాజేందర్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన వయసు 42 సంవత్సరాలు. రాజేందర్ కు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు.గత ఏడేండ్లుగా రిపోర్టర్ గా పనిచేస్తున్న రాజేందర్ కు శు క్రవారం తెల్లవారుజామున గుండెనొప్పి రావడంతో చికిత్స కోసం కల్వకుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో కన్వీనర్ పులిపలుపుల ఆనందం, రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యుజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ తదితరులు రాజేందర్ స్వగ్రామం గట్టు ఇప్పలపల్లి గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్ళి రాజేందర్ బౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో అనారోగ్య సమస్యలతో అనేకమంది జర్నలిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జర్నలిస్టులకు వైద్యం అందక చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కార్యదర్శి తిరుపతి సబ్యులు సహాయ కార్యదర్శి తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# హిడ్మా మరణం వెనుక మర్మం ఏంటి

» హిడ్మా ను ఎందుకు బూటకపు ఎన్కౌంటర్ చేయాల్సి వచ్చింది
» బూటకపు ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరపాలి
» చంపి కట్టుకథ అల్లడానికి గల కారణాలు ఏంటి దీని వెనకాల ఉన్న వారు ఎవరు



**తెలుగు వెలుగు బ్యూరో: మావోయిస్టు నేత హిడ్మా(మారే దుమిల్లి), కామ్రేడ్ శంకర్ (రంపచోడవరం)**
హత్యలపై న్యాయ విచారణ జరిపించి, దోషులకు కఠిన శిక్షలు విధించేందుకు ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో ఈ లేఖను విడుదల చేశారు. కామ్రేడ్ హిడ్మా హత్యకు కామ్రేడ్ దేవజీ కార ణమని మనీష్ కుంజాం, సోనీ సోడి ద్వారా ఇచ్చిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు, దండకా రణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ హిడ్మాను , అతనితో పాటు మరో ఐదుగురిని ఏపీ పోలీసులు నవంబర్ 15న అరెస్టు చేశారని, ఆ తర్వాత 3రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి చంపేశారని పేర్కొన్నారు. ఈ బూటకపు ఎన్కౌంటర్ పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ డిమాండ్ చేసింది.

**నమ్మించి చంపారు..**
హిడ్మా అక్టోబరు 27న విజయవాడకు చెందిన ఒక కలప వ్యాపారితో చికిత్స కోసం విజయవాడకు వెళ్లారని పేర్కొన్నారు. ఆ తర్వాత మరి కొంతమంది కామ్రేడ్లు వెళ్లారని, హిగ్మా తో సహా 6 మంది కామ్రేడ్లను పోలీసులు హత్య చేసి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయినట్లు తప్పుడు కథను అల్లారని మావోయిస్టులు లేఖలో ఆరోపించారు. ఈ రెండు సంఘటనలలో తమ కామ్రేడ్లను బయటకు తీసు కెళ్లిన వ్యక్తులను, ఈ మొత్తం హత్య వెనుక ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అడ పుల్లోని 50 మంది గిరిజనులకు సంబంధించిన వ్యాపారి, అదే జిల్లాలోని ఐటీడీఏకు చెందిన కారు డ్రైవరు. విజయవాడకు చెందిన ఒక కలప వ్యాపారి, విజయవాడకు చెందిన ఓ డాక్టర్ తదితరులందరినీ

**హిడా శంకర్ హత్యలపై విచారణ జరపాలి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో లేఖ విచారణ జరపాలి..**
**విచారించాలన్నారు. ఈ హత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.**

మావోల హత్యకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాల ఇంటెలిజెన్స్ ఏజెన్సీల హస్తం స్పష్టంగా తెలుస్తోందని మావోయి. స్థులు తెలిపారు. కేంద్రం, రాష్ట్రాల ఇంటెలిజెన్స్ ఏజెన్సీల ఆదేశాల మేరకు ఈ క్యామ్రేడ్స్ హిద్మా, శంకర్ మొత్తం 13 మంది కామ్రేడ్లను అరెస్టు చేసి ఈ నకిలీ ఎన్ కౌంటర్లను సృష్టించి హత్య చేశారని స్పష్టమవు.. తోందన్నారు. ఈ హత్యలకు కేంద్ర ప్రభుత్వంలోని పెద్ద అధికారులు బాధ్యులని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి విదేశీ కాపలాదారులు సహకరించారని లేఖలో పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరగాలని కోరారు. అమరులైన వారి పోరాటం వృథా పోదని, వారి బాటలో నడుస్తామని లేఖలో స్పష్టం చేశారు. మరోవైపు ఈ లేఖను ఇంటెలి జెన్స్ వర్గాలు విశ్లేషిస్తున్నారు. లేఖ ఎప్పుడు విడుద లైంది, ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై నిఘా వర్గాలు సమాచారం సేకరిస్తున్నాయి.

# విగ్రహం మాటున ఉన్న రాజకీయం ఏంటి..!?

» తెలంగాణలో తలపండిన కవులు కళాకారులు లేరా..!?
» మళ్లీ తెలంగాణను అగ్నిగోళంగా మార్చడానికేనా..!?
» అసలు విగ్రహ గోల దేనికి..!?

తెలంగాణ రాష్ట్రంలో బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టాలనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా సామాజిక మాధ్యమాల్లో ఇదే చర్చ నడుస్తోంది... వాస్తవానికి తెలంగాణ రవీంద్రభారతిలో బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టడానికి శుభలేఖ సుధాకర్ సన్నహాలు చేస్తున్న సందర్భంలో కొందరు తెలంగాణ ఉద్యమకారులు అడ్డుకోవడం జరిగింది. ఇక ఇదే విషయంపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ నడుస్తోంది...

**వాస్తవానికి తెలంగాణ ఉద్యమంతో బాలసుబ్రమణ్యం కి ఉన్న సంబంధం ఏంటి..?**

తెలంగాణ రాష్ట్రంలో 14 ఏళ్ల పాటు తెలంగాణ ఉద్యమ పోరాటం సాగిన తరుణంలో గాయకుడు బాలసుబ్రమణ్యం ఏ రోజు కూడా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఒక్క మాట ఒక పాట కూడా మాట్లాడలేదు పాట పాడలేదు... అంతెందుకు పాడుతా తీయగాలు స్వర్గీయ అందెశ్రీ గారిని పిలిచి సన్మానించిన తర్వాత అదే అందెశ్రీ బాలు గారిని జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే పాటను పాడమని కోరినప్పుడు బాలసుబ్రమణ్యం పాటంతా బాగానే ఉంది కానీ చివరి లైన్ అది మార్చాలి అని అన్నాడు. ఆ లైను స్వరాష్ట్రమై తెలంగాణ సుభిక్షంగా నిలవాలి అనే పదం బాలసుబ్రమణ్యం కి మింగుడు పడలేదు. ఈ లైన్ తీసేస్తే బాగుంటుంది సమైక్య రాష్ట్రం వర్ధిల్లాలి ఇలా ఉంటే బాగుంటుంది అని చెప్పేసరికి అందెశ్రీ దానికి



ఒప్పుకోకపోవడం ఆ పాట అలా ఆగిపోయింది.. ఆ పాటను మరొక గాయకుడు పాడడం జరిగింది. ఇది జగమెరిగిన చరిత్ర.. ఇక కొంతమంది కళాకారులకు ప్రాంత భేదాలు ఏంటి అని వాదన బలంగా వినపడుతోంది.

**కళాకారులకు ప్రాంతభేదాలు ఉండవు. నిజమే కానీ తెలంగాణ ఉద్యమం తీరుతెన్నులు స్వరాష్ట్రం ఏర్పడిన తీరు విధానం ఒక్కసారి అవలోకనం చేసుకుంటే తప్పదు.**

తెలంగాణ ఉద్యమం 14 ఏళ్ల పోరాటం. తెలంగాణ ఉద్యమంలో 1300 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకున్న త్యాగధనుల కన్న నేల తెలంగాణ.
దేశంలో 28 రాష్ట్రాలు ఉన్న 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన ఆ క్షణం అంతా సులువుగా ఏర్పాటైన విషయం కాదు. ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబాల్లో ఇంకా ఆ వేదన ఆరోధన దుఃఖం ఇంకా పోలేదు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఆత్మగౌరవంతో బతికే బతుకు తెలంగాణ ప్రజలది.. అంతేకానీ సినిమాల్లో బూతు పాటలు పాడి అక్కడికి ఏదో గాన గాంధర్వుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న కళాకారుడు అంటే అది వాళ్ళకి సంతోషం ఉండొచ్చు కానీ తెలంగాణ ప్రజలకు కాదు.. వాస్తవానికి బాలసుబ్రమణ్యం పాడిన పాటలన్నీ పూర్తిగా బూతుకు సంబంధించిన అశ్లీలానికి సంబంధించిన పాటలే ఎక్కువగా ఉన్నాయి. అందులో కొన్ని పాటలు ఆధ్యాత్మికంగా ఉన్నప్పటికీ ఎక్కువగా బూతు పాటలు పాడడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉంటూ తెలంగాణ సంపదను పోగుచేసుకుని ఆయన పాడిన పాటలన్నీ ఆంధ్ర సంస్కృతిని ప్రాంతాన్ని పొగిడే విధంగా ఉన్న పాటలే పాడాడే కానీ ఏ రోజు తెలంగాణ కోసం ఒక మాట ఒక పాట పాడని వారికోసం ఇవ్వాలా విగ్రహ ఏర్పాటు అంటే ఇంతకంటే హాస్యాస్పదం ఇంకొకటి ఉండదు.

**ఇప్పుడు ఈ విగ్రహ గోల ఎందుకు..!?**

సాధించిన తెలంగాణ 10 సంవత్సరాలు దాటి ప్రశాంతంగా సాగుతున్న తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టాలని ఆలోచన తీసుకువచ్చింది శుభలేఖ సుధాకర్. దీని వెనక ఆంధ్ర రాజకీయ పెత్తనం లేకపోలేదు. ఎందుకంటే మళ్లీ తెలంగాణలో తమ ఉనికిని చాటుకోవడానికి కళాకారుని అడ్డం పెట్టుకొని కొంతమంది రాజకీయ దుష్టశక్తులు పండిన పన్నాగానికి ప్రతీక.. విగ్రహం వెనుక అసలు రాజకీయం కొన్ని రాజకీయ శక్తుల కుటిల పన్నాగం.. వాస్తవానికి విగ్రహమే పెట్టాలి అనుకుంటే తెలంగాణ శాసనసభ చుట్టూ 1300 మంది విగ్రహాలు కచ్చితంగా పెట్టాల్సిందే. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసి ఆత్మ బలిదానాలు చేసుకున్న బిడ్డలు తెలంగాణ వారసులు... తెలంగాణ రాష్ట్రం త్యాగాల పునాదుల మీద నిర్మాణం అయింది.. అంతేకానీ అన్ని రాష్ట్రాలు ఏర్పడ్డట్టుగా ఈ రాష్ట్రం ఏర్పడలేదు.. రాజకీయంగా ఆంధ్రావాదులు తట్టుకోలేక ఇలా కళాకారులను అడ్డం పెట్టుకొని విగ్రహం వెనుక కుటిల రాజకీయం చేయడానికి పన్నాగాలు పన్నుతున్నారు..

**ఈనెల 15వ తేదీన రవీంద్రభారతిలో విగ్రహం స్థాపన జరిగితే పరిస్థితి ఏంటి..!?**

తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 15వ తారీఖున రవీంద్రభారతిలో బాలసుబ్రమణ్యం విగ్రహ ప్రతిష్టాపన చేయాలన్న ఆలోచనను వెనక్కి తీసుకోవాలని ఇప్పటికే తెలంగాణ వాదులు గట్టిగా హెచ్చరించినప్పటికీ ఆ దిశగా వాయిదా వేసుకుంటారా లేదా ఖచ్చితంగా బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెడతారా అనే సందేహం ఇంకా రగులుతూనే ఉంది.. నిజానికి విగ్రహం గనక ఏర్పాటు జరిగితే తెలంగాణ మరొక్కసారి అగ్నిగోళంగా మారే అవకాశం లేకపోలేదు.. మూకుమ్మడిగా తెలంగాణ ప్రజలు నిలబెట్టిన విగ్రహాన్ని కూల్చేదాకా నిద్రపోరు అనేది పచ్చి నిజం.. ఎందుకంటే కళాకారుల వరసే తీసుకుంటే తెలంగాణలో బండి యాదగిరి దగ్గర నుంచి సారంగపాణి వరకు కళాకారుల కచ్చితంగా విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందే. అంతెందుకు తాజాగా గద్దర్ అవార్డ్స్ ప్రకటించారు కానీ గద్దర్ ప్రతిమను ఎక్కడైనా పెట్టిన దాఖలు ఉన్నాయా? విగ్రహాలు పెట్టండి అని తెలంగాణ ప్రజలు ఎప్పుడైనా డిమాండ్ చేశారా?
ఇక దివంగత అందెశ్రీ రాసిన గీతాన్ని తెలంగాణ రాష్ట్రం ఆయన రాసిన గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించింది. ఆయన మరణించిన తరువాత ఆయన విగ్రహాన్ని పెట్టే యువజన తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేయకపోవడం గమనార్హం.. ముఖ్యంగా చెప్పుకోవాలంటే దాశరథి అంతకంటే గొప్ప కవులు తెలంగాణ ప్రాంతంలో విగ్రహం పెట్టే అంత వారు ఎవరున్నారు?
ఆంధ్ర మూలాలు మర్చిపోకుండా తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉంటూ తెలంగాణ సంపాదన తింటూ తెలంగాణలో ఆస్తులు సంపాదించుకుంటూ సమైక్య రాష్ట్రానికి వత్తాసు పలికిన గాయకుడు బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టడం తెలంగాణ ప్రజలను ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టడమే... ఈనెల 15వ తేదీన అదే జరిగితే తెలంగాణలో మరొక ఉద్యమం రాజు కోక తప్పదు...
తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవంతో బతికే బతుకే గౌరవం ఇస్తారు. అంతేకానీ ఆంధ్ర వాదుల కుటిల పన్నాగాలకు బలి పశువులుగా మారే అవకాశం ఇకముందు జరగదు జరగబోదు...
రాష్ట్రం సాధించుకున్న మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ఆంధ్ర వాళ్ళ కుటిల రాజకీయ పరిణామాలు ఒక గాయకుడి విగ్రహం ముందు పెట్టి చేసే కుట్ర రాజకీయాలను తెలంగాణ ప్రజలు కచ్చితంగా తరిమికొట్టాల్సిందే...
విగ్రహాలు ఏర్పాటు చేయాలని బాలసుబ్రమణ్యం అడిగారా..? విగ్రహాలు పెట్టాలి అనే ఆలోచన ఆంధ్ర నాయకులకు ఎందుకు వచ్చింది? అంటే ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రాజకీయ అలజడులు రేపాలని వలసంద్రుల ఆలోచనలకు ఇది ప్రతిరూపమని తెలంగాణ ప్రజలు ఏనాడు పసిగట్టారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ససేమిరా బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టరాదు అంటూ పలువురు తెలంగాణ ఉద్యమకారులు అడుగు ముందుకు వేశారు. విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి తెలంగాణ ప్రజలు మూకుమ్మడిగా ఏకమై కచ్చితంగా ఈ కార్యక్రమాన్ని నిలిపివేసే దాకా ఉద్యమం జరపాల్సిన సమయం ఆసన్నమైంది...
సామాజిక మాధ్యమాల్లో బాలసుబ్రమణ్యం విగ్రహం పెడితే ఏమవుతుంది అని తమకి ఇష్టం వచ్చినట్టు మాట్లాడే సామాజిక మాధ్యమాల వాళ్లకి ఒక్కటే చెప్పదలుచుకున్న.. తెలంగాణ రాష్ట్రం ఆత్మ బలిదానాల త్యాగాల పునాదుల మీద నిర్మితమైంది. ఆయన కళాకారుడైతే కావచ్చు గాన గాంధర్వుడైతే అవ్వచ్చు అంతేకానీ తెలంగాణ వాడికే ఇక్కడ స్థానం విగ్రహం మరింకేదైనా..
తెలంగాణ ఉద్యమంలో కనీసం ఒక మాట పాడని వారికి ఇక్కడ చోటు లేని లేదు... ఎందుకంటే ఇది ఉద్యమ తెలంగాణ పోరు తెలంగాణ....

# బీసీ హక్కుల కోసం బలైన బీసీ బిడ్డ! రాజ్యాధికారం కోసం అగ్గి రాజేసిన సాయి ఈశ్వర చారి త్యాగం!

**- 42% రిజర్వేషన్ గాలిమాటలకే బలి! బీసీల హక్కులను మరిచిన కాంగ్రెస్**
**- మలిదశ బీసీ ఉద్యమం తక్షణ కర్తవ్యం : టీఆర్పీ యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్**

**మహబూబాబాద్ - తెలుగు వెలుగు :**
తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం చేసిన పోరాట నేల ఇది. అదే గడ్డపై, ఇప్పుడు బీసీ రాజ్యాధికార హక్కుల కోసం పోరాటం చేస్తున్న యువకుడు సాయి చారి ఆత్మబలిదానం రాష్ట్ర రాజకీయాలను, బీసీ సమాజాన్ని కదిలించింది. కీలకమైన బీసీ సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం పతాక స్థాయికి చేరిన నేపథ్యంలో, ఈ విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టించింది. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయి చారి కన్నుమూయడం, బీసీ సమాజానికి జరిగిన తీరని అన్యాయానికి పరాకాష్టగా నిలిచింది.
మలిదశ ఉద్యమ శంఖారావం!
ఈ విషాదంపై టీఆర్పీ రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ స్పందిస్తూ, అధికార పార్టీలపై అక్షరాలా అగ్గి రాజుకున్నారు. "తెలంగాణ కోసం శ్రీకాంత చారి, ఇప్పుడు బీసీల కోసం సాయి చారి! బీసీలకు జరుగుతున్న



అన్యాయం, వారి హక్కుల హరణం ఎంత తీవ్రంగా ఉందో ఈ యువకుడి త్యాగం ప్రపంచానికి తెలియజేస్తోంది. ఇది కేవలం ఒక ఆత్మహత్య కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన బీసీల ఆవేదన!" అని ఆయన నిప్పులు చెరిగారు.
ఆత్మబలిదానానికి దారితీసిన కాంగ్రెస్ వైఖరి!
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పూర్తిగా మాట మార్చిందని అనిల్ కుమార్ ఆరోపించారు. ఈ మోసపూరిత వైఖరి, తమకు అన్యాయం కొనసాగుతుందనే తీవ్ర నిరాశకు గురి చేసిందని, దీంతో మానసికంగా కుంగిపోయిన సాయి చారి ఈ అత్యంత దురదృష్టకర నిర్ణయం తీసుకున్నాడని ఆయన కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు.
బీసీ బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలి!
ఇప్పుడైనా బీసీ సమాజం మేల్కోవాలని, సాయి చారి త్యాగాన్ని వృథా చేయకుండా సంఘటితం కావాలని వరిపల్లి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.
బీసీల రాజకీయ, విద్యా,ఉద్యోగ, సామాజిక హక్కులను దెబ్బతీస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజాస్వామ్య పద్ధతిలో, ఓటుతో బొంద పెట్టాలి!" అని ఆయన తీవ్ర స్థాయిలో పిలుపునిచ్చారు.
కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని, ఈ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా రాజ్యాంగ పరమైన శాశ్వత పరిరక్షణ కల్పించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. "సాయి చారి త్యాగం ఒక హెచ్చరిక! బీసీ యువత ఇకపై ఉద్యమ సారథులుగా మారి, మలిదశ బీసీ పోరాటం ప్రారంభించాలి!" అని అనిల్ కుమార్ స్పష్టం చేశారు.

# లంచమా అవినీతి కంచమా !

**- ప్రజల పాలిట యమదూతల్ల తయారైన ప్రభుత్వ ఉద్యోగులు**



ప్రజల కష్టాలను తీర్చాల్సిన అదనపు కలెక్టర్ యమ బటుడిలా తయారై పిక్కు తింటున్న వైనం ఆయనే హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలుగు వెలుగు :హన్మకొండ ఏసీబీ కి చిక్కిన అవినీతి తిమింగలం హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ఇంచార్జ్ డిఈఓ గా ఉన్న వెంకట్ రెడ్డి ని ట్రాప్ చేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు.. పుత్తూరు హై స్కూల్ అనుమతి పునరుద్ధీకరణ కు 60000 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు ఆయనతో పాటు లంచం తీసుకుంటుండగా పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్ మనోజ్ ను కూడా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు. హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కారు జిల్లా అడిషనల్ కలెక్టర్ గా కొనసాగుతూ (డి ఈ ఓ) ఉన్న వెంకట్ రెడ్డి ఒక పాఠశాల విషయం లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.. ప్రస్తుతం హన్మకొండ కలెక్టరేట్ లో విచారణ జరుపుతున్నారు

# తమ వృత్తి ధర్మం మరిచి లంచాల మాయలో ప్రభుత్వ ఉద్యోగులు

**(తెలుగు వెలుగు ) రంగారెడ్డి ప్రతినిధి:**
లంచం ఇస్తే కానీ పనిచేయమనే అధికారులు ప్రభుత్వాలు



మారిన మేము మారము లంచం లేకుండా పనిచేయడం మా వల్ల కాదు ఏసీబీ వలలో చందూరు డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్...
గట్టుపల్ (మం) తెరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరిన బాధితులు ..
వివరాలు అందించినందుకు గాను రూ పదిహేను వేలు డిమాండ్...
ఏసీబీ ని ఆశ్రయించిన సదరు బాధితులు...హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో ఏసీబీకి పట్టుబడ్డ చంద్రశేఖర్....డిమాండ్ చేసిన రూ పదిహేను వేలతో అడ్డంగా దొరికిపోయిన డిప్యూటీ ఎమ్మార్వో....

# ఎవరిని సంప్రదించకుండానే లేబర్ కోడ్లు

**తెలుగు వెలుగు హైదరాబాద్,డిసెంబర్5**
కేంద్ర ప్రభుత్వం ఎవరిని సంప్రదించకుండానే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. బీఆర్టీయూ అధక్షుడు రాంబాబు యాదవ్తో కలిసి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక చట్టాలను కుదించి 29 కు పరిమితం చేసి నాలుగు లేబర్ కోడ్స్ను తెచ్చిందని మండిపడ్డారు. కార్మిక వర్గాలు ఈ కొత్త లేబర్ కోడ్స్పై ఆందోళనగా ఉన్నాయన్నారు. చట్టాలు పాస్ చేసే ముందు కార్మికు వర్గాల అభిప్రాయాన్ని కేంద్రం తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టాలకు నిబంధనలు రూపొందించే క్రమంలో ఇప్పుడు కేంద్రం అభిప్రాయం చెప్పమంటున్నది. బీఆర్ఎస్ పార్టీ తరపున లేబర్ కోడ్లపై అభిప్రాయాలు సేకరించి ఓ నిర్ణయం తీసుకునేందుకు రేపు తెలంగాణ భవన్లో ఉదయం పదకొండు గంటల నుంచి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల కార్మికు సంఘాల నేతలు, వివిధ పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు, అసంఘటిత రంగ కార్మిక సంఘాల నేతలు, బీఆర్ఎస్ కార్మిక విభాగం నేతలు ఈ రౌండ్ టేబుల్ మీటింగ్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం డిసెంబర్ 6 2025

# నియోజకవర్గంలో 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

» జనగామ జిల్లాలో అత్యధిక ఏకగ్రీవాలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే అయ్యాయి.....
» ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతోనే ఏకగ్రీవాలు.....
» గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ ను ఎన్నుకోవాలి
» నిజాయితీ గల అభివృద్ధి, అవినీతి లేని పథకాల అమలు కోరుకునే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి......







**తెలుగు వెలుగు జనగాం జిల్లా**
జనగామ జిల్లా పరిధిలో అత్యధిక ఏకగ్రీవాలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే కావడం చాలా సంతోషమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న 110గ్రామ పంచాయతీలకు 10గ్రామ పంచాయతీలు అలాగే రెండవ విడతలో ఎన్నికలు జరగనున్న ధర్మసాగర్, వేలేరు మండలాలలో 2,గ్రామ పంచాయితీలు మొత్తం 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు ధర్మసాగర్ వేలేరు మండలాలలో విత్ డ్రా కు రేపటి వరకు సమయం ఉన్నందున మరిన్ని ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉందని అన్నారు ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులకు తక్షణమే 25లక్షలప్రభుత్వ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు
గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు సర్పంచ్ ను ఎన్నుకోవాలని సూచించారు ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఏ రకమైన అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని తెలిపారు ఇతర పార్టీల అభ్యర్థులు గెలుస్తే ప్రభుత్వం దగ్గరికి ఎమ్మెల్యే దగ్గరకు రాలేరని దింతో గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందని వెల్లడించారు కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు ఎమ్మెల్యే కడియం శ్రీహరితోనే అభివృద్ధి జరుగుతుంది అని అనుకుంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తెలిపారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఎక్కడా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు గడిచిన 2ఏళ్లలో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణి వంటి అభివృద్ధి సంక్షేమ పనులు జరుగుతున్నాయని తెలిపారు దేవాదుల ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండో పంటకు కూడా సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు నిజాయితీతో కూడిన అభివృద్ధి అవినీతి లేకుండా సంక్షేమ పథకాల అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ నాయకులు, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామని జగన్నాథం ను గెలిపించాలి

## - కాంగ్రెస్ పార్టీ యువ నేత దోర్నాల భరద్వాజ్



**గట్టుప్పల నవంబర్ 5 తెలుగు వెలుగు**
గట్టుప్పల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నామని జగన్నాథం ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యువ నేత దోర్నాల భరద్వాజ్ తెలిపారు.సీరియల్ నెం.5 లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరిని కోరారు.గ్రామంలో అందుబాటులో ఉంటూ నిరంతరం అభివృద్ధి కి కృషి చేస్తున్న నామని జగన్నాథం గారిని గెలిపించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీతో నే గ్రామ అభివృద్ధి సాధ్యమని అన్నారు

# గోవిందపూర్ గ్రామ 4 వ వార్డు గా బరిలో యావపురం పూజిత రాజు గౌడ్

## - స్టూల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి




**వర్గల్ డిసెంబర్ 05,తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గోవిందపూర్ గ్రామ పంచాయతీ నాలుగవ వార్డ్ మెంబర్ గా యావపురం పూజిత రాజు గౌడ్ పోటీలో ఉన్నారు ఈ సందర్భంగా పూజిత రాజు గౌడ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నాయకుడిగా కాకుండా ఒక సైనికులు గా పనిచేస్తారని మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు గ్రామ పంచాయతీ నిధులు తో నాలుగవ వార్డ్ లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు గోవిందపూర్ గ్రామ ప్రజలారా మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు స్టూల్ గుర్తుకు పై ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ, 04 రోజుల జైలు శిక్ష

» మద్యం సేవించి వాహనాలు నడిపిన (05) మందికి 50,000/- జరిమానా
» గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి




**గజ్వేల్ డిసెంబర్ 05, తెలుగు వెలుగు**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 07 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి (05) మందికి 50,000/- రూ జరిమానా,(02) వ్యక్తులకు 04 రోజుల జైలు శిక్ష, విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

## - రాయపోల్ ఎస్సై మానస



**రాయపోల్ డిసెంబర్ 05,తెలుగు వెలుగు**
గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని రాయపోల్ ఎస్సై మానస హెచ్చరించారు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన బాణాపురం నర్సింలు తండ్రి ఎల్లయ్య బెల్ట్ షాపులో తనిఖీలు చేపట్టగా, ఇంపిరియల్ బ్లూ 180 ఎంఎల్ 90 బాటిల్స్ ,17,100 రూ, విలువగల మద్యం పట్టుకున్నట్లు చెప్పారు వెంటనే ఆ మద్యంను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు చెప్పారు నరసింహులు పై కేసు నమోదు చేయడం జరిగింది అలాగే మండలంలో ఏ గ్రామంలో అయినా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇకమీదట ఎవరు కూడా బెల్ షాప్ నిర్వహించి ప్రజల మధ్య గొడవలకు కారణమవొద్దని హెచ్చరించారు

# నూజివీడు సీడ్స్ కంపెనీలో దొంగతనం చేసిన దొంగలు అరెస్ట్





**ములుగు డిసెంబర్ 05 తెలుగు వెలుగు**
గత నెలలో కొంతకాలంగా నూజివీడు సీడ్స్ కంపెనీలో దొంగతనం చేసిన దొంగలు శుక్రవారం అరెస్ట్ చేశారు ములుగు రూరల్ సిఐ మహేందర్ రెడ్డి , ములుగు ఎస్సై మీడియా సమావేశ నిర్వహించారు వివరాలు తెలియపరుస్తూ కొత్తూరు గ్రామంలోని నూజివీడు సీడ్స్ కంపెనీలో గత కొంతకాలంగా అందులో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, కొందరు ఉద్యోగులు బయటి వ్యక్తులతో కలిసి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను ఎటువంటి బిల్లులు చెల్లించకుండా 6 రకాల మొక్కజొన్న విత్తనాలు రకాలు 9968 కిలోలు, విలువ రూ: 57,50,000/- దొంగతనంగా బయటకు పంపించినారని, గత నేల29.రోజున ఫిర్యాదు చేయగా కేసు పరిశోధన చేపట్టిన గజ్వేల్ రూరల్ సిఐ పి.మహేందర్ రెడ్డి ములుగు ఎస్ఐ వి. రఘుపతి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసు దర్యాప్తు చేపట్టి కంపెనీలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు బయట వ్యక్తులను గుర్తించి వారిని అరెస్టు చేసినారు. సిఐ మాట్లాడుతూ కేసు దర్యాప్తులో ఉండగా గురువారం రోజునా సాయంత్రం కంపెనీలో సెక్యూరిటీగా పనిచేస్తున్న పందిరి రమేష్ గతంలో పని చేసి మానేసిన పెద్దిరెడ్డి సురేష్ కామారెడ్డి జిల్లా గాంధారి మండలానికి చెందిన బస్సీ యశ్వంత్, సోహెల్ నూజివీడు కంపెనీలో నుండి దొంగతనంగా విత్తనాలు తరలించడానికి కంపెనీ సమీపంలో వేచి ఉన్నారని సమాచారం మేరకు అక్కడకు వెళ్లి వారి పట్టుకుని విచారించగా తాము చేసిన నేరాన్ని అంగీకరించారు. వారితో పాటు కంపెనీలో సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న అశోక్ రెడ్డి d.s. సునా, మనోహర్, శ్రీమంత్ బోయి, నబిన్ లాజిస్టిక్ విభాగంలో పనిచేస్తున్న రాధాకృష్ణ ఇతనితో పాటుగా బండ మైలారంకు చెందిన పెరుగు రమేష్ మహబూబ్ నగర్ కు చెందిన నరేందర్, భూపాలపల్లికి చెందిన ప్రవీణ్, మెదక్ ఫతేనగర్ కు చెందిన నాగరాజు శివలు ఈ నేరంలో భాగస్వామ్యం కలిగి ఉన్నారని అంగీకరించారు వీరిలో ప్రఫుల్ సున, శ్రీమంత్ బోయి, నబీన్ ఒడిశాకు చెందినవారు. ప్రస్తుతం పందిరి రమేష్, పెద్దిరెడ్డి సురేష్ కుమార్, బస్సీ యశ్వంత్, సోహైల్, బస్సీ గణేష్, రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, నరేందర్, రమేష్, ప్రవీణ్ పోలీస్ అదుపులో ఉండగా ప్రఫుల్ సున, శ్రీమంతు బోయి, నబిన్, నాగరాజు, శివ మరియు మనోహర్ లు పరారీలో ఉన్నారు. అరెస్టు కాబడిన వ్యక్తుల వద్ద నుండి 3,29,500/- రూ నగదు 12 మొబైల్ ఫోన్లు, మూడు వాహనాలు స్వాదీన పర్చుకొని నిందితులను కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది త్వరలోనే మిగిలిన నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు

# ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్

## - అందుబాటులో ఉంట అభివృద్ధి చేస్తా



**గట్టుప్పల.నవంబర్5.తెలుగు వెలుగు**
గట్టుప్పల.గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ గీత ఇంటింటి ప్రచారం.ఉంగరం గుర్తుకు తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తమకు ఓటెయ్యాలని పలు వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# కాప్రా లో రాత్రి వేళ అక్రమంగా అక్రమ నిర్మాణం.

- మండల తహసీల్దార్ ఆదేశాలు భేఖాతర్...
- నాలా పక్కన అక్రమ నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించినా పట్టించుకొని భవన నిర్మాణదారులు...
- యదేచ్ఛగా రాత్రిపూట పనులు చక్కబెడుతున్న నిర్మాణదారులు...





**కాప్రా ప్రతినిధి డిసెంబర్ 5 తెలుగు వెలుగు**
కాప్రా మండల పరిధిలోని రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారి గణేష్ టెంపుల్ దగ్గరలో నాలాకు ఆనుకుని అక్రమ నిర్మాణం చేపడుతున్నారని పిర్యాదులు వెల్లువెత్తడంతో స్పందించిన కాప్రా మండల ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ రెవెన్యూ అధికారులతో సందర్శించి ఇది ముమ్మాటికీ అక్రమ నిర్మాణమని తేల్చి పనులు ఆపాలని నిర్మాణదారుడిని హెచ్చరించి పనులు పూర్తిగా నిలిపివేసినా లెక్కచేయని భవన నిర్మాణ దారులు, గుట్టు చప్పుడు కాకుండా రాత్రిపూట, ఉదయం పూట పనులు కానిస్తున్న వైనం, వెంటనే అక్రమ నిర్మాణదారుడిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు, సోషల్ వర్కర్లు, స్థానికులు రెవెన్యూ, మున్సిపల్, హైడ్రా అధికారులను డిమాండ్ చేస్తున్నారు...




# ఇద్దరు భార్యలతో నామినేషన్లు , ఏ భార్యను సర్పంచ్ చెయ్యాలనే సందిగ్ధం లో భర్త

**సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట ప్రతినిధి డిసెంబర్ 5 తెలుగు వెలుగు**
సర్పంచ్ పదవికి నామినేషన్ లో ఎన్నో ఘటనలు చోటు చేసుకుంటూ ఉన్నాయి. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట%-%భూంపల్లి మండలం జంగపల్లి సర్పంచ్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నవంబర్ నెల 30న తన మొదటి భార్యతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు వేయించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా తప్పులు ఉంటే స్క్రూటినీలో ఎక్కడ తొలగిస్తారోనన్న భయంతో రెండో భార్యతో మరో నామినేషన్ వేయించారు. నామినేషన్ల దాఖలు ముగిసే సమయానికి ఈ ఇద్దరే పోటీలో ఉన్నారు. వీరిలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకుంటే సర్పంచ్ పదవి ఏకగ్రీవంకానుంది.

# సాయి ఈశ్వర్ చారీ అంతిమయాత్రలో పాల్గొందాం...

## - తెలంగాణ రాజ్యాధికార పార్టీ

**హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 5 తెలుగు వెలుగు**
బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేసిన రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా వొంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారీ అంత్యక్రియలు శనివారం జగద్గిరిగుట్టలో వారి స్వగృహం నందు జరగనున్నాయి.ఈ అంతిమయాత్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు అందురూ హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పార్టీ ప్రతినిధులు పిలుపునిచ్చిరు రేపు రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఉదయం 9 గంటల వరకు జగద్గిరిగుట్టకి రావాల్సిందిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు

